ప్రజాశక్తి

శుక్రవారం 15 డిసెంబర్ 2023 8 పేజీలు



గుంటూరు



పల్నాడు





జొన్న, మొక్కజొన్నపై రైతుల దృష్టి

- తొలగిన వర్షాభావంతో చిగురించిన ఆశలు
- వారం పాటు పొలాల్లో నీటి నిల్వతో రబీ పంటలకు మేలు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

రబీ సాగులో వ్యవసాయ శాఖ వద్దని చెప్పినా జొన్న, మొక్కజొన్న సాగుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు. ఖరీఫ్‌లో సాగు చేసిన వరి కోతల అనంతరం ప్రతి ఏటా రబీలో ఈ పంటలను సాగు చేస్తారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ముగిసే సమయంలో తీవ్ర వర్షాభావం ఏర్పడటం, అక్టోబరు మొత్తం వర్షాల్లేకపోవడం, 21 రోజుల పాటు వేడిగాలులు వీయడం, నాగార్జున సాగర్, పులిచింతల జలాశయాల్లో నీటి నిల్వలు తగ్గిపోవడం తదితర కారణాల దృష్ట్యా నీటిని ఎక్కువగా వినియోగించే జొన్న, మొక్కజొన్న సాగు చేయవద్దని సూచించారు. అయితే అన్యూహంగా మిచౌంగ్ తుపాను వచ్చి ఖరీఫ్ పంటలను నష్టం చేకూర్చినా అధిక వర్షాల వల్ల రెండో పంటగా జొన్న, మొక్కజొన్న సాగుకు నీటి కొరత తీరింది.

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో అధిక వర్షాల వల్ల దాదాపు వారం పాటు పొలాల్లో నీరు నిలిచిపోవడం, ఖరీఫ్ పంటలు దెబ్బతినడం, వాటిని తొలగించిన తరువాత భూమిలో తేమ కొనసాగుతుండటం, ఎండలు తక్కువగా ఉండటం, చలి తీవ్రత పెరిగి రాత్రి వేళ మంచుకురవడం వల్ల ప్రస్తుతానికి నీటి ఎద్దడి లేనందున జొన్న, మొక్కజొన్న సాగు చేయాలనే ఆలోచనలో రైతులున్నారు. ప్రధానంగా గుంటూరు జిల్లాలో వరి సాగు చేసిన 1.50 లక్షల ఎకరాలు, పల్నాడు జిల్లాలో వరి సాగు చేసిన మరో 40 వేల ఎకరాల్లో రెండో పంటగా ఈ పంటలను సాగు చేయాలని రైతులు యోచిస్తున్నారు. గుంటూరు జిల్లాలో 51 వేల ఎకరాలు జొన్న సాగు చేస్తారని అంచనా కాగా గతనెలాఖరు వరకు 1100 ఎకరాల్లోనే సాగు చేశారు. ఈనెల మొదటివారంలో తుపాను రావడం, తరువాత పొలాల్లో నీటి నిల్వలు తొలగకపోవడం, దెబ్బతిన్న పంటలను ఇంకా పూర్తిగా తొలగించకపోవడం వల్ల జొన్న సాగు ఇంకా పూర్తిస్థాయిలో ప్రారంభం కాలేదు. మొక్కజొన్న సాగు కూడా 50 వేల ఎకరాల్లో సాగు చేస్తారని అంచనా కాగా ఇప్పటి వరకు కేవలం వెయ్యి ఎకరాల్లోనే వేశారు. ఈ నెల 15 నుంచి ఈ రెండు పంటలు వేయడానికి రైతులు సంసిద్ధులవుతున్నారు. 20 వేల ఎకరాల్లో శనగ సాగు చేస్తారని అంచనా ఉండగా తుపాను రావడానికి ముందు వరకు 17 వేల ఎకరాల్లో శనగ వేశారు. అయితే దాదాపు 10 వేల ఎకరాల్లో శనగ పైరు తుపానుకు నీట మునిగి దెబ్బతింది. 15 వేల ఎకరాల్లో మినుము సాగవుతుందని అంచనా వేయుగా కేవలం 3 వేల ఎకరాల్లో సాగైంది. దాదాపు

2లో

గుంటూరు



నరసరావుపేట



పనిభారం తగ్గించాలి

- కలెక్టరేట్ల వద్ద ఆశా వర్కర్ల 36 గంటల నిరసన ప్రారంభం
- పలు పార్టీలు, ప్రజా సంఘాలు సంఘీభావం

ప్రజాశక్తి-గుంటూరు, పల్నాడు జిల్లా



గుంటూరులో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ఆశా వర్కర్లకు పనిభారం తగ్గించాలని, వారాంతపు సెలవులు ఇవ్వాలని ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు కోరారు. ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వ్యాప్తపిలుపులో భాగంగా గుంటూరు కలెక్టరేట్ ఎదుట, పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని ధర్నా చౌక్‌లో 36 గంటల నిరసనలు గురువారం ప్రారంభమయ్యాయి. గుంటూరలో నిరసనకు యూనియన్ జిల్లా అధ్యక్షులు కె.లక్ష్మీ అధ్యక్షత వహించగా ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు, టిడిపి జిల్లా అధ్యక్షులు తెనాలి శ్రావణ్‌కుమార్, వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొని మద్దతు తెలిపారు. స్కీమ్ వర్కర్ల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యం తగదని అన్నారు. తెలంగాణ ఎన్నికల్లో ప్రభుత్వ ఓటమిని గుర్తెరిగి ఆశా వర్కర్ల సమస్యల పరిష్కరించాలన్నారు. ఆశాల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళామని అన్నారు. సిఐటియు రాష్ట్ర కార్యదర్శి దయా రమాదేవి మాట్లాడుతూ మహిళలకు ఉండే సాధారణ ఆరోగ్య సమస్యలను పరిగణనలోకి తీసుకోకుండా వారాంతపు సెలవులు, మెడికల్ లీవులు, మెటర్నిటీ లీవులు, ఇతర పండుగ సెలవులు కూడా ఇవ్వకుండా వెట్టిచాకిరీ చేయిస్తున్నారని అన్నారు. ఎన్ని సమస్యలున్నా 365 రోజులూ పని చేయాల్సిందేనని, సెలవు మంజూరు కావాలంటే డాక్టర్, పిహెచ్‌సి సూపర్‌వైజర్, ఎఎన్‌ఎం ఇలా ముగ్గురి నుండి అనుమతి తీసుకోవాల్సి వస్తోందని తెలిపారు. సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఆర్.వి.నరసింహారావు మాట్లాడుతూ ఆశాల ఆందోళనకు సిఐటియు ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకూ పోరాడాలని పిలుపునిచ్చారు. సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ ప్రస్తుత నిత్యావసర సరుకుల ధరలతో పోల్చితే కనీస వేతనం రూ.26 వేలు ఉండాలని, కానీ ఆశా వర్కర్లకు అందులో సగం కూడా దక్కట్లేదని అన్నారు. పేరుకు పార్ట్‌టైమ్ వర్కర్లయినా ఫుల్‌టైమ్ పనిచేస్తూ శ్రమ దోపిడీకి గురి చేస్తున్నారని

2లో

ప్రముఖ రచయిత సోమేపల్లి వెంకటసుబ్బయ్య కన్నుమూత

వార్త మెయిన్‌లో

వార్తలు లోపలి పేజీల్లో



గుంటూరు సమ్మె శిబిరంలో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు



సత్తెనపల్లి సమ్మె శిబిరంలో మాట్లాడుతున్న సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్

అప్పుడు హామీలు - ఇప్పుడు దుర్భాషలు

- అంగన్వాడీల సమ్మెలో నాయకులు ఆగ్రహం
- ప్రభుత్వం, అధికారుల తీరుపై విమర్శలు
- గుంటూరు పల్నాడు జిల్లాల్లో బహుముఖ రూపాల్లో నిరసనలు
- రాజకీయ పార్టీలు, సంఘాల నుండి వెల్లువెత్తిన సంఘీభావం
- అండగా ఉంటామని, ప్రభుత్వం దిగొచ్చేదాక ఉద్యమించాలని పిలుపు



వినతిపత్రం ఇస్తున్న నాయకులు

సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-తాడేపల్లి

సుందరయ్యనగర్ కరకట్టకు ఇరువైపులా నిర్మించుకున్న ఇళ్లకు పట్టాలివ్వాలని, మహానాడులోని అసైన్డ్ స్థలాలను జీవో ప్రకారం క్రమబద్ధీకరణ చేయాలని, కష్ణా నదికి రివిట్మెంట్ వాల్ నిర్మించి అక్కడి ఇళ్లకు పట్టాలు మంజూరు చేయాలని కోరుతూ స్థానిక సచివాలయంలో బాధితులు సీపీఎం ఆధ్వర్యంలో అర్జీ సమర్పించారు. స్థానిక ప్రగతిబాల విద్యాలయం వద్ద చిప్స్ చల్లి వదిలేసిన రోడ్డును వెంటనే నిర్మించాలని ఆ రోడ్డు వాసులు, విద్యాలయం కరస్పాండెంట్ అర్జీ ఇచ్చారు. రోడ్డు సరిగా లేక విద్యార్థులు, స్థానికులు పలు ఇబ్బందులు పడుతున్నారని వారు వివరించారు. నాసరయ్య ర్యాంపు, పక్కనున్న ప్రాంతాల్లో మురుగు కాలువలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, మురుగు నీటిని ట్యాంకర్ ద్వారా మళ్లించేందుకు వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుందని బాధితులు మరో అర్జీని స్థానిక సచివాలయాల కార్యదర్శులకు అందించారు. ఈ కార్యక్రమానికి సుందరయ్య నగర్ రెండు శాఖల కార్యదర్సులు కొట్టే కరుణాకర్, గిరిజా నాయకత్వం వహించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ భుజంగరావు,కొట్టే ప్రభాకర్,షేక్ భాషా, శేఖర్,వసుంధర, లక్ష్మీ, బేబీ,మాధురి,రేణుక,ఉష ,కొండబాబు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరా వేళలు మార్చాలని వినతి

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి కొత్తూరు 4, 17 వార్డుల్లో మంచినీటి వేళల సరఫరాలో మార్పు చేయాలని సిపిఎం శాఖ కార్యదర్శి దొంతి రెడ్డి విజయభాస్కర్ రెడ్డి నగరపాలక సంస్థ అధికారులకు విజ్ఞప్తి చేశారు. గత నెల రోజుల ను మంచినీల్లు ఉదయం ఏడున్నర గంటల నుండి పంపిణీ చేయడం వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. మంచినీటి సప్లై ఆలస్యంగా ప్రారంభించడం వలన ప్రతి ఇంటి పనులు చేసుకునేందుకు ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని అన్నారు. మంచినీటి పంపిణీ వేళలు మార్పు చేయాలని సిపిఎం నిర్వహించిన ప్రజాభిప్రాయ సర్వేలో స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేశారని పేర్కొన్నారు. ప్రస్తుతం పెరిగిన ఆర్థిక ఇబ్బందులతో ప్రతి కుటుంబంలోని భార్యాభర్త ఇద్దరు పని చేస్తున్నారని, కావున పని ప్రదేశాలకు వెళ్ళుటకు ఉదయమే ఇంటి పనులు, వంటావార్పిడి సరి చేసుకోవాల్సిన అవసరం ఏర్పడుతుందన్నారు. వీటన్నింటిని పరిగణలోకి తీసుకోని ఉదయం 6 గంటలకు మంచినీరు సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

జొన్న, మొక్కజొన్నపై రైతుల దృష్టి

(మొదటి పేజీ తరువాయి)

రెండు వేల ఎకరాల్లో మినుము తుపానుకు దెబ్బతింది.

పల్నాడు జిల్లాలో 20 వేల ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేయాల్సి ఉండగా 3 వేల ఎకరాలలో సాగు చేశారు. 25 వేల ఎకరాల్లో శనగ సాగుచేస్తారని అంచనా కాగా 15 వేల ఎకరాల్లో సాగు చేశారు. తుపాను వల్ల 10 వేల ఎకరాల్లో తుపాను దెబ్బతింది. 5 వేల ఎకరాల్లో మినుము సాగు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు కేవలం వెయ్యి ఎకరాల్లోనే సాగు చేశారు. ప్రస్తుతం రబీ పంటలుగా సాగు చేసిన శనగ, మినుము, పెసర తదితర పంటలు తుపానుకు దెబ్బతినడం వల్ల ప్రత్యామ్నాయంగా ఇప్పటికిప్పుడు జొన్న, మొక్కజొన్న తప్ప ఇతర పంటలు వేసేందుకు కూడా అవకాశం లేదంటున్నారు. పల్నాడు జిల్లాలో 1.24 లక్షల ఎకరాల్లో. గుంటూరు జిల్లాలో 30 వేల ఎకరాల్లో మిర్చి సాగు చేయగా అధిక వర్షాల వల్ల రెండు జిల్లాల పరిధిలో దాదాపు 40 వేల ఎకరాల్లో మిర్చి పంట దెబ్బతింది. మిర్చి పీకేసి ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటల సాగుకు రైతులు సమాయత్తం అవుతున్నారు.

క్రమశిక్షణతో మెలిగి ఉన్నతంగా ఎదగండి

వర్సిటీ ఫార్మశీ కళాశాల తరగతుల ప్రారంభంలో వీసీ ప్రొఫెసర్ పి.రాజశేఖర్

ప్రజాశక్తి - ఎఎన్‌యు



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ ఫార్మసీ కళాశాలలో గురువారం నాడు మొదటి సంవత్సరం తరగతులను గురువారం ప్రారంభించారు. ముఖ్య అతిథిగా వర్సిటీ వీసీ పి.రాజశేఖర్ హాజరై మాట్లాడుతూ విద్యార్థుల అభ్యున్నతికి అవసరమైన సదుపాయాలన్నీ కల్పించామని, క్రమశిక్షణతో మెలిగి రాణించాలని అన్నారు. ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎ.ప్రమీల రాణి మాట్లాడుతూ విద్యార్థులంతా నిబంధనలు పాటిస్తూ మంచి ప్రవర్తనతో ఎదగాలని, క్రమం తప్పకుండా క్లాసులకు హాజరు కావాలని సూచించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ బి.కరుణ, రెక్టార్ పి.వరప్రసాద్‌మూర్తి ఓఎస్‌డి డాక్టర్ కె.సునీత, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మెషిన్ లెర్నింగ్‌పై సదస్సు

ఆంధ్రప్రదేశ్ హైయర్ ఎడ్యుకేషన్ ప్లానింగ్ బోర్డు గుంటూరు రీజియన్ క్లస్టర్ గ్రూప్ ఆధ్వర్యంలో బేసిక్స్ అండ్ అప్లికేషన్స్ ఆఫ్ మెషిన్ లెర్నింగ్ అండ్ డీప్ లెర్నింగ్ అనే అంశంపై వర్సిటీలో గురువారం సదస్సు నిర్వహించారు. సదస్సుకు ప్రొఫెసర్ సంధ్యకోల్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా హాజరైన గుంటూరు రీజియన్ క్లస్టర్ గ్రూప్ కన్వీనర్ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.రాజశేఖర్ మాట్లాడారు. మానవ జీవితానికి కృత్రిమ మేధస్సుకు మధ్య గల సంబంధాన్ని వివరించారు. మానవ మేధస్సు నుంచి ఉద్భవించిన కృత్రిమ మేధస్సు మానవాళిని భవిష్యత్తులో నియంత్రించగలిగే స్థాయికి వెళ్లినా ఆశ్చర్యం లేదన్నారు. విట్ ఏపీ వీసీ ప్రొఫెసర్ కోటారెడ్డి మాట్లాడుతూ విశ్వవిద్యాలయాలు ఒకదానితో ఒకటి సహకారం అందించుకుంటూ పరిశోధనలో కొనసాగిస్తే అద్భుత ఫలితాలను సాధించొచ్చన్నారు. విట్ ఏపీ, ఎఎన్‌యు కలిసి సాధించిన ఐసిఎంఆర్ ప్రాజెక్టు అందుకు నిదర్శనమని తెలిపారు. ఎస్ఆర్ఎం ఏపీ వీసి ప్రొఫెసర్ మనోజ్ కె.అరోరా మాట్లాడుతూ మానవ జీవితాలను అభివృద్ధిలో కృత్రిమ మేధస్సు ఏ విధంగా అనుసంధానం అవుతుందో వివరించారు. ఆర్కిటెక్చర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఈ.శ్రీనివాసరెడ్డి మిషన్ లెర్నింగ్ డీప్ లర్నింగ్ అనే అంశంపై ప్రసంగించారు. అప్లికేషన్ ఆఫ్ డీప్ లెర్నింగ్ మిషన్ లెర్నింగ్ ఇన్ మెడికల్ ఫీల్డ్ అనే అంశంపై వివిఐటి అధ్యాపకులు కె.గిరిబాబు, అసోసియేట్ ప్రొఫెసర్ ఎన్.కృష్ణప్రసాద్ మాట్లాడారు. సంధ్య కోల్ మాట్లాడుతూ గుంటూరు, కృష్ణా, ప్రకాశం జిల్లాలో సామాజిక సమస్యలను గుర్తించి దానిపై పరిశోధనలు కొనసాగించాలని, ఆర్సీసీజీ పరిధిలోని 12 విశ్వవిద్యాలయాలు పరిశోధనలు వేగవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ బి.కరుణ, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.గంగాధర్‌రావు, సిడిసి డిన్ కె.మధుబాబు, ఓఎస్‌డి కె.సునీత, పీజీ పరీక్షల కో-ఆర్డినేటర్ ఉదయ్ కుమార్, రీసెర్చ్ డెవలప్మెంట్ సెల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ కిరణ్మయి, ఏపీ హైయర్ ఎడ్యుకేషన్ ప్లానింగ్ బోర్డు మెంబర్ డాక్టర్ ఆర్.రవిశంకర్‌రెడ్డి పాల్గొన్నారు.



బెనర్జీబాబును సత్కరిస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్

ఇంధన పొదుపుపై ఆర్‌విఆర్‌లో అవగాహన సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు

విద్యుత్ పొదుపుతోనే భవిష్యత్ వెలుగు సాధించుకోవచ్చని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవం పురస్కరించుకొని గురువారం కళాశాల ఐఐసి సహకారంతో రెనవల్‌బుల్ క్లబ్ ఆధ్వర్యంలో 'ఎనర్జీ కన్సర్వేషన్ అండ్ ఇన్నోవేటివ్' పేరుతో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జోసిల్ లిమిటెడ్ కంపెనీ ప్రొడక్షన్ అడ్వైజర్ ఆర్.బెనర్జీబాబు విద్యార్థులకు ఇంధనశక్తి ప్రాముఖ్యత, వాతావరణ మార్పుల్లో దాని ప్రభావం భవిష్యత్‌లో ఇంధన శక్తి కొరత ఏర్పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఇంధన ఉత్పాదకత కోసం జరిగే వివిధ ప్రక్రియల వల్ల ఏర్పడే వాతావరణ కాలుష్యం నివారించేందుకు సోలార్ ఎనర్జీ, బయో ఎనర్జీ ఉత్పాదకతను పెంచటంతోపాటు, కాలుష్య రహిత నూతన ఇంధన శక్తులను ఆవిష్కరిస్తూ దేశ ఆర్థిక ప్రగతికి బాటలు వేయాలని అన్నారు. కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ ప్రసంగించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, డైరెక్టర్లు డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

24 క్రాఫ్ట్‌పై ప్రతిపాదనలు

ప్రజాశక్తి-తెనాలిరూరల్ : మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ తరపున తెలంగాణ సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి 24 క్రాఫ్ట్స్‌పై ప్రతిపాదనలు పంపించినట్లు 'మా ఎపి' వ్యవస్థాపకులు దిలీప్ రాజా పేర్కొన్నారు. గురువారం స్థానిక కార్యాలయంలో విలేకర్లతో ఆయన మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి అభినందనలు తెలిపారు. తెలంగాణలో సినిమాలు నిర్మిస్తున్న నిర్మాణ సంస్థలకు రూ.కోటి సబ్సిడీని ప్రకటించాలని ప్రతిపాదనలు పంపించామని, ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల్లో తెలుగు సినిమాలు విడుదలవుతున్న నేపథ్యంలో జీఎస్టీ మినహాయింపు నిర్మాతలకు వర్తించేలా జీవో జారీ చేయాలని ప్రభుత్వానికి సూచించారు. తెలంగాణాలో 485, ఆంధ్రలో 'యూ' ఉన్నటువంటి 1097 థియేటర్లలో నెలకు వారం రోజుల పాటు చిన్న సినిమాలను ప్రదర్శించాలనే నిబంధనను పరిశీలించాలని, ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు విజ్ఞప్తి చేశారు. సినిమా నిర్మాణ వ్యయం భారీగా పెరిగిన నేపథ్యంలో నిర్మాతల వెసులుబాటు కోసం రెండు రాష్ట్రాల నిర్మాణ సంస్థలకు కోటి రూపాయల సబ్సిడీని ప్రకటించాలని అన్నారు. తెలంగాణ సిఎం కలసి సినిమాటోగ్రఫీ మంత్రితో చర్చిస్తామన్నారు.

పనిభారం తగ్గించాలి



గుంటూరులో మాట్లాడుతున్న దయ రమాదేవి

(మొదటి పేజీ తరువాయి)

విమర్శించారు. తెనాలి శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆశాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు వై.నేతాజి మాట్లాడుతూ ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆశాల సమస్యలను తీవ్ర నిర్లక్ష్యం చేస్తుందన్నారు. కోవిడ్ సమయంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ముందుభాగాన నిలిచి పనిచేశారన్నారు. అటువంటి ఆశాల సమస్యల పట్ల నిర్లక్ష్యం తగదన్నారు. ఒకే పనిని రెండు రకాలుగా చేయిస్తూ పనిభారం పెంచుతున్నారన్నారు. ఒకే డేటాను ఆన్‌లైన్‌లో నమోదు చేయటంతోపాటు, రికార్డుల్లోనూ ఎక్కించాలని చెప్పటం విడ్డూరంగా ఉందన్నారు. ఆన్‌లైన్‌గానీ, రికార్డు గానీ ఏదో ఒకటే చేయించాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రిటైర్మెంట్ బెన్ఫిట్స్ రూ.5 లక్షలు ఇవ్వాలని, సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని, రూ.10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ ఇవ్వాలని, ఇళ్ల స్థలం, ఇళు నిర్మించి ఇవ్వాలని, మరణించిన ఆశాల కుటుంబంలో అర్హులైన వారిని ఆశాలుగా తీసుకోవాలని, ఎఎన్ఎం, హెల్త్ సెక్రెటరీల నియామకాల్లో ఆశాలకు వెయిటేజి ఇవ్వాలని, డిమాండ్ చేశారు. కార్యక్రమానికి ఎల్ఐసి ఉద్యోగుల సంఘం నాయకులు వివికె సురేష్, అంగన్‌వాడీ యూనియన్ దీప్తి, కాంట్రాక్ట ఎక్ట్రిసిటీ యూనియన్ నాయకులు పవన్, రాంబాబు, బ్యాంకు ఉద్యోగుల సంఘం నాయకులు సాంబశివరావు, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి జ్యోతి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ధనలక్ష్మీ, జిల్లా కోశాధికారి లక్ష్మీ తదితరులు ప్రసంగించారు.

నరసరావుపేటలో నిరసనకు యూనియన్ జిల్లా సహాయకార్యదర్శి ఎం.భూలక్ష్మి అధ్యక్షత వహించారు. శు క్రవారం ధర్నా చౌక్ నుండి కలెక్టరేట్ వరకు నిర్వహించే భారీ ర్యాలీని జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆశాలకు ప్రభుత్వ పథకాలన్నీ వర్తింపజేయాలని, విధి నిర్వహణలో రూ.4 వేల వరకు అవుతున్న ఖర్చులు ప్రభుత్వం భరించాలని కోరారు. సర్వేల పేరుతో ఊపిరి సలపని పని ఇస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వేధిస్తున్నాయన్నారు. చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించకుండా శ్రమ దోపిడీ చేస్తున్నాయన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయ నాయక్ మాట్లాడుతూ రూ.10 వేల గౌరవ వేతనం ఇస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నా రక రకాల యాప్‌ల పేరుతో 24 గంటలు వెట్టిచాకిరి చేస్తున్నారని, వైద్య సిబ్బంది చేయాల్సిన అనేక రకాల పనులను బెదిరించి ఆశాలతోనే చేయిస్తున్నారని విమర్శించారు. మొబైల్ వర్క్‌కు సంబంధించి శిక్షణేమీ ఇవ్వకుండా 14 రకాల యాప్‌ల ద్వారా పనిచేయిస్తున్నారని, గ్రామీణ, ఏజెన్సీ ప్రాంతాల్లో ఇంటర్నెట్ సమస్యలున్నా, ఫోన్లు పని చేయకపోయినా ఆశా వర్కర్లను బాధ్యులుగా చేస్తూ వేధిస్తున్నారని మండిపడ్డారు. ఆశా వర్కర్లు చేసే ప్రతి పోరాటానికి సిఐటియు అండగా ఉంటుందని చెప్పారు.



నరసరావుపేటలో మాట్లాడుతున్న ఎం. నాగేశ్వరరావు, ఎస్.ఆంజనేయ నాయక్

యూనియన్ పల్నాడు జిల్లా అధ్యక్షులు డి.శివకుమారి మాట్లాడుతూ పిహెచ్‌సికి పిలిపించిన ప్రతి సందర్భంలో టీఏ, డీఏలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వం ఇచ్చే సెల్‌ఫోన్లు పని చేయకపోవడంతో సొంత డబ్బులతో కొనాల్సి వస్తోందన్నారు. ఆన్‌లైన్ వర్క్‌తో పాటు 26 రకాల రికార్డులు రాయాల్సి వస్తోందని, వీటినీ ఆశాలే కొనాల్సిన దుస్థితి నెలకొందని తెలిపారు. ప్రతిరోజు రిజిస్టర్లో సంతకాలు చేయాలని హెల్త్ క్లినిక్, సచివాలయంలో రోజంతా కూర్చోవాలని మిగిలిన సమయంలో ఫీల్డ్ వర్క్ చేయాలని వేధింపులకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఈ ఒత్తిళ్లను తట్టుకోలేక పలువురు గుండెపోటుతో చనిపోయిన సందర్భాలూ ఉన్నాయని తెలిపారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు డి.అమూల్య, కౌలు రైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.రామారావు, సిఐటియు నరసరావుపేట మండల అధ్యక్షులు సిలార్ మసూద్, రొంపిచర్ల మండలం కార్యదర్శి ఎస్.వెంకటేశ్వరరాజు, సిపిఐ పల్నాడు జిల్లా కార్యదర్శి ఎ.మారుతి వరప్రసాద్ మాట్లాడి పోరాటానికి సంఘీ భావం తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎం.రత్నకుమారి, ఎం.ధనలక్ష్మి, కె.బుజ్జి, భారీగా ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. నిరసన శిబిరంలో ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి టి.పెద్దిరాజు, కళాకారులు కె.నాగేశ్వరరావు తదితరులు గేయాలు ఆలపించారు.

క్లోమో గ్రంథిలో స్టెంట్ తొలగింపు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

అయిదు సంవత్సరాలుగా ఇరుక్కున్న క్లోమ గ్రంథిలో స్టెంట్‌ను ఎండోస్కోపి ద్వారా ప్రభుత్వ ఆసుపత్రి గ్యాస్ట్రో ఎంట్రాలజీ వైద్యులు గురువారం విజయవంతంగా తీశారు. కృష్ణ జిల్లా ఉయ్యూరుకు చెందిన చింతయ్య క్రోనిక్ పంక్రీటైటిస్ వ్యాధితో బాధపడుతూ హైదరాబాద్ ఏఐజి అయిదారు సంవత్సరాలు క్రితం పాంక్రీజ్ నాళంలో స్టెంట్ వేయించుకున్నారు. స్టెంట్ మామూలుగా ఆరు నెలల్లో తీసివేయాలని కానీ పేషెంట్ ఆర్థిక స్తోమత లేకపోవడం వల్ల ఆసుపత్రి కి వెళ్ళలేకపోయారు. ఈ నెల 12 న గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి గ్యాస్ట్రో ఎంట్రాలజీ ఓ పి కి వచ్చారు. రోగిని ఆసుపత్రి లో చేర్పించి వివిధ పరీక్షలు చేశారు. ఆచార్య లు డాక్టర్ కవిత, సహాయ ఆచార్యులు డాక్టర్ నాగూర్ బాషా పరీక్షించి ఎండోస్కోపీ ద్వారా తీయాలని నిర్ణయించారు. ఈ నెల 13వ తేదీన డాక్టర్ నాగూర్ బాషా విజయవంతంగా స్టెంట్ తీశారు. రోగిని వెంటనే డిశ్చార్జ్ చేసారని సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. వైద్య బృందానికి అభినందనలు తెలిపారు. ఈ ఆపరేషన్ లో డాక్టర్ శివ రామకృష్ణ, డాక్టర్ అనిల్ కుమార్, మత్తువైద్యులు నీకోలెస్, పోలయ్య, విష్ణు మహేష్ పాల్గొన్నారు.

గోతాల గోదాములో అగ్ని ప్రమాదం

రూ .10 లక్షల ఆస్తి నష్టం - ఘటనపై అనుమానం వ్యక్తం చేసిన యజమాని

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



బూడిద కుప్పగా మిగిలిన గోతాలు

నరసరావుపేట మండలంలోని చినతురకపాలెం గ్రామంలోని గోతాల గోదాములో శుక్రవారం తెల్లవారు జామున అగ్నిప్రమాదం సంభవించింది. ఈ ఘటన ఉదయం వెలుగులోకి వచ్చింది. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న నరసరావుపేట అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. తురకపాలెం గ్రామంలో ఉన్న మైనారిటీలు 80 శాతం మంది ధాన్యం సంచుల వ్యాపారం చేసుకుని జీవనం సాగిస్తుంటారు. రైతులు మరియు రైస్ మిల్లర్ల వద్ద నుండి పాత గోతాలు కొనుగోలు చేసి మరమ్మతులు నిర్వహించి రాష్ట్ర వ్యాప్తంగా తిరుగుతూ అందుబాటు దరలలో దాన్యం సంచులు తిరిగి రైతులకు విక్రయిస్తూ ఉపాధి పొందుతారు. ఇదే తరహాలో వ్యాపారం చేసుకుంటున్న గ్రామానికి చెందిన షేక్ ముజావర్ మహబూబ్ సుభానికి చెందిన గోతాల గోదాములో అగ్ని ప్రమాదం సంభవించి రూ 10 లక్షల నష్టం వాటిల్లింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ఘటన స్థలానికి చేరుకొని ప్రమాదం జరిగిన తీరును జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. బాధితులు కొందరు వ్యక్తులపై అనుమానం వ్యక్తం చేయగా ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్న పోలీసులు విచారిస్తున్నారు. ఇదిలా ఉండగా జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి ఎంవి సుబ్బారావు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్లనే ప్రమాదం జరిగిందని వెల్లడించారు.

ఎదుగుదల లేని శిశువులకు కంటి పరీక్షలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గర్భిణీ మహిళలు నొప్పులకు భరించలేకపోవడం.. ముహూర్తల పేరుతో శస్త్ర చికిత్సల కోసం తాపత్రయం పడుతుండటం బాధాకరమని ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేసారు. ఆసుపత్రి శుశ్రుత హాలులో జిల్లా బాలల సత్వర చికిత్స కేంద్రం ఆధ్వర్యం లో నెలలు నిండకుండా పుట్టిన,బరువు తక్కువ పిల్లలకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశం లో డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ నాగరికత పెరుగుతున్న సమాజం లో ముహూర్తం పెట్టుకుని పిల్లలకు జన్మనిచ్చేందుకు తల్లులు సిద్ధపడుతుండటం విచారకరమన్నారు. దానివల్ల అనేక దుష్పరిణామాలు చోటు చేసుకుంటున్నాయని ఆయన చెప్పారు. ప్రకతి పరంగా శిశువు జన్మనిస్తే ఆ బిడ్డ ఆరోగ్య వంతంగా ఉంటారని ఆయన అన్నారు. సాధారణ శస్త్ర చికిత్సలు వల్ల శిశు వు లు ఆరోగ్యంగా పుడతారని ఈ విషయాన్నీ ప్రతి తల్లితండ్రులు గుర్తించాలన్నారు.

నెలలు నిండకుండా శిశువులు జన్మనిస్తే ఆరోగ్యవంతంగా ఉండటం కష్టమని ఆయన అన్నారు. పుట్టిన పిల్లలు తల్లి తండ్రులు తగు జాగ్రత్తలు తీసుకుంటే ఆరోగ్యవంతంగా ఉంటారని ఆయన అన్నారు. మానవ తప్పిదం వల్ల ముహుర్తాలు పెట్టుకుని శిశువులకు జన్మనివ్వాలని అనుకోవడం మూర?త్వం అవుతుందని ఆయన అన్నారు. నెలలు నిండకుండా ఆపరేషన్ చేయడం వల్ల పిల్లలు అంగవైకల్యం తో జన్మించే అవకాశం ఉందని ఆయన తెలిపారు. ప్రతి శిశువు ఎలాంటి సమస్యలు లేకుండా ఉండాలంటే ప్రతి తల్లి సహకరించాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. నెలలు నిండక పోతే పుట్టుక తో లోపాలు, పౌష్టికాహార లోపాలు, బాల్యం లో వచ్చే వ్యాధులు, వైకల్యంతో బాధపడే చిన్నారులు జన్మిస్తారని ఆయన అన్నారు. జిల్లా బాలల సత్వర చికిత్స కేంద్రం చిన్నారులకు వైద్య సేవలు సత్వరంగా అందించేందుకు కృషి చేయాలనీ ఆయన సూచించారు. పిల్లల్లో పుట్టుకతో వచ్చిన లోపాలను గుర్తించి వైద్య పరీక్షలు చేసి మందులు అందించాలన్నారు. చిన్నారులకు కంటి నిపుణుల సమక్షంలో కంటి పరీక్షలు నిర్వహిస్తున్నారని ఆ యన అన్నారు. కంటి లోపాలు ఉన్న పిల్లలకు ఉచితంగా వైద్య సేవలు అందిస్తున్నామని ఆయన అన్నారు. కంటికి తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలు పాటిస్తే ఎంతో మంచిదని అయన చెప్పారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రావణ్ బాబు మాట్లాడుతూ జిల్లా బాలల సత్వర చికిత్స కోసం వచ్చే చిన్నారులకు వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు. నెలలు నిండిన గర్భిణులు ప్రసవం తర్వాత శిశువు లు ఆరోగ్యంగా ఉంటారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమం లో సివిల్ సర్జన్ ఆర్ ఎం ఓ. డాక్టర్ సతీష్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఆశా సజని పాల్గొన్నారు.

చోరీ కేసుల్లో ముగ్గురు అరెస్ట్

రూ.2 లక్షల సొత్తు స్వాధీనం



పోలీసులు స్వాధీనం చేసుకున్న సామాగ్రి, ఆటో, స్కూటీ

ప్రజాశక్తి- తెనాలి :రాత్రివేళ షాపులు, ఇళ్ళల్లో దొంగత నాలకు పాల్పడుతున్న నిందితులను రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. ఎస్సై సిహెచ్ వెంకటేశ్వర్లు స్థానిక స్టేషన్లో గురువారం వెల్లడించిన వివరాలిలా ఉన్నాయి. ఒక మైనర్ బాలుడు తో కలిసి గుంటూరు నల్లచెరువు ప్రాంతానికి చెందిన చల్ల భవాని శంకర్, డి ఎస్ నగర్కు చెందిన పరిమి అనిల్ కుమార్, యాదవ వర్కర్స్ కాలనీకి చెందిన చింతా చైతన్య అలియాస్ చింతకాయ దొంగతనాలకు అలవాటు పడ్డారు. తెనాలి రూరల్ పరిధిలోని కొలకలూరు, కాజీపేట, సంగం జాగర్లమూడి, నందివెలుగు గ్రామాలలో రాత్రివేళ సంచరిస్తూ షాపులలో, ఇళ్ళల్లో అల్యూమినియం గిన్నెలు, బియ్యం, నూనె ప్యాకెట్లు దొంగతనం చేస్తున్నారు. వాటిని విక్రయించగా వచ్చిన సొమ్ముతో జల్సాలకు అలవాటుపడ్డారు. ఆయా దొంగతనాలపై కేసు నమోదు చేసిన రూరల్ పోలీసులు నిందితులైన మైనర్ బాలుడితోపాటు చల్లా భవాని శంకర్, చింత చైతన్యలను గురువారం నందివెలుగు జంక్షన్ వద్ద అరెస్టు చేశారు. వారు దొంగతనాలకు ఉపయోగించిన స్కూటీ, ఆటో, అలాగే అల్యూమినియం దబరాలు, నూనె ప్యాకెట్లు, బియ్యం ప్యాకెట్లను కూడా స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న సొత్తు విలువ రూ.2 లక్షల వరకు ఉంటుందన్నారు మైనర్ బాలుడుని జువైనల్ హోమ్ కి తరలించగా, మిగిలిన ఇరువురిని కోర్టుకు హాజరు పరచగా రిమాండ్ విధించినట్లు చెప్పారు. సమావేశంలో ఏఎస్ఐ పోతురాజు, కానిస్టేబుల్స్ పి శ్రీనివాసు, ఎం రాము, పి లక్ష్మీకాంత్ పాల్గొన్నారు.

జిజిహెచ్‌లో రెండోసారి కేన్సర్ కణితిని తొలగించిన వైద్యులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రెండోసారి కేన్సర్ కణితిని తొలగించిన అరుదైన ఘటన జిజిహెచ్ నాట్కో కేంద్రంలో శుక్రవారం జరిగింది. మొదటి సారి క్యాన్సర్ కణితిని తొలగించడానికి హైదరాబాద్ ఎం యన్ జె క్యాన్సర్ ఆసుపత్రి లో వైద్యం చేశారు. రెండోసారి కూడా క్యాన్సర్ గడ్డ రావడంతో గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి నాట్కో క్యాన్సర్ ఆసుపత్రి లో ఉచితంగా వైద్యం చేసి రోగికి స్వాంతాన చేకూర్చినట్లు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. ప్రకాశం జిల్లా పామర్రు కు చెందిన పద్మారావు క్యాన్సర్ వ్యాధి తో ప్రభుత్వ ఆసుపత్రి లోని నాట్కో క్యాన్సర్ ఆసుపత్రి కేంద్రం లో ఈనెల 4వ తేదీన చేరారు. 2015 లో హైదరాబాద్ లోని ఎంయన్ జె క్యాన్సర్ ఆసుపత్రి లో క్యాన్సర్ గడ్డ ఉందని చికిత్స చేయించుకున్నారు. కొంతకాలం ఆరోగ్యంగా ఉన్న రోగి కి మళ్ళీ వ్యాధి తిరగ పెట్టింది. ప్రైవేట్ ఆసుపత్రి కి వెళ్లగా పరీక్షలు చేసి పొట్టలో గడ్డ ఉందని ఆపరేషన్ కోసం అయిదారు లక్షలు ఖర్చు అవుతుందన్నారు. ఆర్థిక భారం మోయలేక ఈ నెల నాలుగు తేదీన గుంటూరు లోని ప్రభుత్వ ఆసుపత్రి నాట్కో క్యాన్సర్ ఆసుపత్రి లో చేరారు. క్యాన్సర్ వైద్యులు డాక్టర్ దుర్గా ప్రసాద్(రేడియాషన్), డాక్టర్ శివరామకష్ణ (మెడికల్ ఆంకాలజీ) సర్జికల్ ఆంకాలజి ఇంచార్జి ప్రొఫెసర్ డాక్టర్ జాహ్నవి , అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పోతిరెడ్డి వెంకట రెడ్డి బందం ట్యూమర్ బోర్డు లో చర్చించారు. రోగికి ఆపరేషన్ చేసి కిమో థెరపి ఇవ్వాలని నిర్ణయించారు. అయిదు రోజుల క్రితం రోగికి డాక్టర్ జాహ్నవి, డాక్టర్ వెంకట రెడ్డి ఆపరేషన్ చేసి పొట్ట లో ఉన్న భారీ గణితిని తొలగించి ఆపరేషన్ చేసి విజయవంతంగా తొలగించారు. ఈ సందర్భంగా కారుణ్య సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు దేవి నాయుడు పేద రోగికి విజయవంతంగా శస్త్ర చికిత్స చేసినందుకు డాక్టర్ కిరణ్ కుమార్ ను శాలువా కప్పి సత్కరించారు. ఈ ఆపరేషన్ ప్రైవేట్ ఆసుపత్రి లో కనీసం అయిదారు లక్షలు ఖర్చు అవుతుందని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమం లో అనస్థీషియా వైద్యులు డాక్టర్ ప్రవీణ్, నాట్కో సమన్వయకర్త వై అశోక్ కుమార్ , రాయల సేన నాయకులు ఈశ్వర్, హైకోర్ట్ న్యాయవాది బాలాజీ నాయుడు, రాయల్ కాప్స్ సభ్యులు పద్మారావు పాల్గొన్నారు.

అధ్యాపక ఉద్యమ నాయకుడు చందర్లపాటి లక్ష్మీనారాయణ మృతి

ప్రజాశక్తి-గుంటూరు



ఉపాధ్యాయ, అధ్యాపక సమస్యలపై, హక్కుల సాధన కోసం అప్పటి ఉద్యమ నేత ఎమ్మెల్సీ ఎంకే మాణిక్యరావు అనుయాయుడిగా అవిశ్రాతంగా పోరాడటంతోపాటు, సమాజ సేవకుడిగా కీర్తి గడిచిన పాలిటెక్నిక్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ చందర్లపాటి లక్ష్మీనారాయణ గురువారం గుంటూరులోని రమేష్ ఆసుపత్రిలో మరణించారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.లక్ష్మీనారాయణ ఆకస్మిక మతి పట్ల ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, ఎన్వి నరసింహారావు, బిఎస్ఎన్ఎల్ యూనియన్ నాయకులు చందర్లపాటి వెంకటేశ్వర్లు, పలు అధ్యాపక సంఘాల నాయకులు తమ విచారం వ్యక్తం చేశారు.

సమ్మెకు సంఘీభావ వెల్లువ

- అంగన్వాడీలకు మద్దతుగా వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు
- సమ్మె శిబిరాలను సందర్శించి అండగా ఉంటామని, ప్రభుత్వం దిగొచ్చేదాక పోరాడాలని పిలుపు

రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా పల్నాడు జిల్లాలో అంగన్వాడీలు చేపట్టిన సమ్మె గురువారం మూడో రోజుకు చేరింది. సమ్మె శిబిరాలను వివిధ సంఘాలు, పార్టీల నాయకులు సందర్శించి సంఘీభావం తెలిపారు.



పారిశుధ్య కార్మికుల సమ్మె నోటీసు

ప్రజాశక్తి - దాచేపల్లి

తమ సమస్యల పరిష్కారం కోసం 21వ తేదీ నుండి రాష్ట్ర వ్యాప్తంగా సమ్మెలోకి వెళ్తున్నట్లు మున్సిపల్ కార్మికులు ప్రకటించారు. ఈ మేరకు దాచేపల్లి మున్సిపల్ కమిషనర్‌కు గురువారం సమ్మె నోటీసు ఇచ్చారు. ఈ సందర్భంగా యూనియన్ కార్యదర్శి శామ్యూల్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని, ఇంజినీరింగ్ కార్మికులకు స్కిల్ పేస్కేల్ అమలు చేయాలని కోరారు. కార్మికులకు ప్రతిఏటా ఇవ్వాల్సిన నూనెలు, చెప్పులు, సబ్బులు, యూనిఫాం సరిగా అందడం లేదని చెప్పారు. సమస్యలపై ఇప్పటికే పలుమార్లు విన్నవించామని, అయినా ప్రభుత్వంలో స్పందన లేని నేపథ్యంలో సమ్మెకు సిద్ధమయ్యామని చెప్పారు.


గురజాల


పిడుగురాళ్లలో సంఘీభావం తెలుపుతున్న రైతు సంఘం, యుటిఎఫ్ నాయకులు


పిడుగురాళ్లలో సంఘీభావంగా మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు


చిలకలూరిపేటలో మాట్లాడుతున్న వై.రాధాకృష్ణ


నరసరావుపేటలో చిన్నారులతో సహా సమ్మె శిబిరానికి తరలివచ్చిన అంగన్వాడీలు

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

అంగన్వాడిల సహనానికి పరీక్ష పెట్టొద్దని, వారి జీవితాలతో చెలగాటమొద్దని ప్రభుత్వాన్ని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్ కుమార్ హెచ్చరించారు. స్థానిక తాలూకా సెంటర్ వద్ద సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి సంఘీభావం తెలిపారు. కార్యక్రమానికి సిఐటియు నాయకులు పి.మహేష్ అధ్యక్షత వహించారు. విజయ్‌కుమార్ మాట్లాడుతూ అంగన్వాడిలకు వేతనాలు పెంచుతామనే ముఖ్యమంత్రి హామీ ఉత్త మాటలుగానే మిగిలిందని అన్నారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా మార్చి 20న ఆందోళన చేసిన నేపథ్యంలో శాసన మండలిలో ఐసిడిఎస్ మంత్రి ఇచ్చిన హామీ నేటికీ నెరవేరలేదని గుర్తు చేశారు. చాలీచాలని వేతనాలతో, పనిభారంతో, భద్రత లేని ఉద్యోగాలతో పని చేస్తున్న అంగన్వాడీల పట్ల ప్రభుత్వం మొండివైఖరి సరికాదన్నారు. ఉద్యమిస్తున్న వారిపైనా పోలీసులను ప్రయోగించి నిర్బంధానికి పాల్పడ్డం దుర్మార్గమన్నారు. అంగన్వాడీ సెంటర్ల పర్యవేక్షణ పేరుతో ఫుడ్ కమిషనర్, తహశీల్దార్, ఎంపిడిఒలు, ఇతర రాజకీయ నాయకులు తనిఖీలు చేస్తూ అంగన్వాడీలను అవమానిస్తూ, వేధింపులకు గురించేస్తున్నారని మండిపడ్డారు. మినీ సెంటర్ల ప్రధాన సెంటర్లుగా మార్చలేదని, హెల్పర్ల ప్రమోషన్ సంబంధించి చర్యలూ చేపట్టలేదని విమర్శించారు. సెంటర్ల నిర్వహణకు అంగన్వాడిలే పెట్టుబడులు పెట్టాల్సిన దుస్థితి నెలకొందని, ఇది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యానికి నిదర్శనమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని, కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, సర్వీసులో ఉండి మృతి చెందిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా సమ్మెకు యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు విజయకుమారి, మండలం అధ్యక్షులు రవీంద్రనాత్ ఠాగూర్, ఎస్‌టియు నాయకులు ఎస్ఎం సుభాని, రైతు సంఘ మండల అధ్యక్షులు ఎం.నరసింహారావు, సిపిఎం పట్టణ కార్యదర్శి డి.విమల, ఐద్వా నాయకులు జి.ఉమశ్రీ, జి.రజినీ, సిపిఐ నాయకులు వేణుగోపాల్, జనసేన నాయకులు కె.సాంబశివరావు, డివైఎఫ్ఐ నాయకులు జె.రాజ్ కుమార్ మద్దతు తెలిపారు. అంగన్వాడీ నాయకులు జి.సుజాత, ఎస్.అహల్య, జ్యోతి, ధనలక్ష్మి, విజయలక్ష్మి, ఉమాదేవి, రామాదేవి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని ధర్నా చౌక్ వద్ద సమ్మె శిబిరంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా అధ్యక్షులు కెపి మెటిల్డాదేవి మాట్లాడారు. బాలింతలు, గర్భిణులు, చిన్నారులు ఆరోగ్య పరంగా బాగుంటున్నారంటే అందుకు అంగన్వాడీలు చేస్తున్న సేవలే కారణమనే విషయం ప్రభుత్వం గుర్తించాలన్నారు. అయితే వారికి మాత్రం అరకర వేతనాలే ఇస్తున్నారని, దీనికితోడు పని ఒత్తిడి, రాజకీయ వేధింపులు ఎక్కువయ్యాయని ఆవేదన వెలిబుచ్చారు. సమ్మెకు టిడిపి, వ్యవసాయ కార్మిక సంఘం, వివిధ ప్రజా సంఘాలు మద్దతు తెలిపాయి. శిబిరాన్ని సందర్శించిన టిడిపి డాక్టర్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, ప్రముఖ వైద్యులు డాక్టర్ గౌతమి సంఘీభావంగా మాట్లాడుతూ సమగ్ర శిశు సంక్షేమ పథకాన్ని బలోపేతం చేయాలని కోరుతూ చేపట్టిన సమ్మెను ప్రభుత్వం దిగొచ్చేదాకా కొనసాగించాలన్నారు. హామీలతో మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన వైసిపి ఇప్పుడు హామీలను విస్మరించడమే కాకుండా అన్ని వ్యవస్థలనూ భ్రష్టు పట్టిస్తోందని విమర్శించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు షేక్ సిలార్ మసూద్, ఎస్.వెంకటేశ్వరరాజు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి టి.పెద్దిరాజు, నాయకులు కె.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - చిలకలూరిపేట

స్థానిక ఎన్‌ఆర్‌టి సెంటర్‌లో సమ్మె శిబిరాన్ని కౌలురైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వై.రాధాకృష్ణ సందర్శించి మాట్లాడుతూ అతి తక్కువ వేతనాలతో పని చేస్తున్న అంగన్వాడీలకు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలన్నారు. పని ఒత్తిడితో సతమతమవుతున్న వారికి ఎఫ్ఆర్ఎస్ యాప్‌ను రద్దు చేయాలని, అన్నింటినీ ఒకే యాప్‌గా మార్చాలని కోరారు. రాజకీయ ఒత్తిళ్లు మానుకోవాలని, ఎన్నికలప్పుడు జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. సిఐటియు పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఆంజనేయనాయక్ మాట్లాడుతూ తొలినాళ్లలో అంగన్వాడీ వర్కర్లకు రూ.2500 ఇచ్చేవారని పోరాటాల ఫలితంగా ప్రస్తుతం రూ.10,500 ఇస్తున్నారని, వేతనంతో కూడిన మెడికల్ లీవ్ దక్కాయని గుర్తు చేశారు. ప్రస్తుతం న్యాయమైన అంశాలపై చేపట్టిన సమ్మెకు అన్ని పార్టీలు, సంఘాలు, ప్రజలు మద్దతుగా నిలవాలని కోరారు. అంగన్వాడీల పోరాటాలకు సిఐటియు సంపూర్ణ మద్దతు ఉంటుందని చెప్పారు. మద్దతు తెలిపిన వారిలో వ్యవసాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.రోశయ్య, విద్యుత్ శాఖ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జె.రాజశేఖర్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎం.విల్సన్, సిఐటియు మండల కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు, యడ్లపాడు మండల నాయకులు టి.కోటేశ్వరరావు ఉన్నారు. సమ్మె శిబిరంలో అంగన్వాడీ నాయకులు జి.సావిత్రి, కె.రమాదేవి తదితరులున్నారు.

ప్రజాశక్తి -పిడుగురాళ్ల

స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద సమ్మె శిబిరాన్ని మాజీ ఎమ్మెల్యే యరపతినేనీ శ్రీనివాసరావు సందర్శించి సంఘీభావం తెలిపారు. అంగన్వాడీలపై వైసిపి ప్రభుత్వం నిర్బంధం విధిస్తోందని, సరైన వేతనాలు అమలు చేయడం లేదని అన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే అంగన్వాడీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి గోపాలరావు సమ్మె శిబిరాన్ని సందర్శిం మద్దతుగా మాట్లాడారు. తెలంగాణలో కంటే అధికంగా వేతనం ఇస్తామని హామీనిచ్చి నాలుగున్నరేళ్లయినా నెరవేర్చలేదని విమర్శించారు. సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం, గ్రాట్యుటీ ఎందుకు అమలు చేయరని ప్రశ్నించారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ అమలు చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.విజయసారథి, మండల కార్యదర్శి శ్రీనివాసరావు, ఎఐటియుసి నాయకులు కృష్ణనాయక్, పి.సుజాత మద్దతు తెలిపారు. సిఐటియు మండల కార్యదర్శి టి.శ్రీనివాసరావు, అంగన్వాడీ నాయకులు డి.శాంతమణి, షేక్ హాజర, శివరంజని, కవిత, ఆనందకుమారి, పీర్ మాబీ, అరుణ, భ్రమరాంబ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - దాచేపల్లి

నియోజకవర్గ కేంద్రమైన గురజాలలో ఆర్‌డిఒ కార్యాలయం ఎదుట సమ్మె శిబిరాన్ని రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఏపూరి గోపాలరావు సందర్శించి మద్దతు తెలిపారు. యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి దేవకుమారి మాట్లాడుతూ అంగన్వాడి సమస్యలను ప్రభుత్వం పరిష్కరించపోగా నిర్బంధం విధిస్తోందని, సెంటర్ తాళాలు పగలగొడతామని బెదిరించడం హేయమని మండిపడ్డారు. ఇదేతీరు కొనసాగితే సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎం.రత్నం, బి.రాధా, జ్యోతి, ప్రమీల, మల్లేశ్వరి, సుమతి, సైదాబి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - వినుకొండ

స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సమ్మె శిబిరాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా శిబిరం నుండి శివయ్య స్తూపం వరకు ప్రదర్శన చేశారు. అనంతరం అక్కడ మానవహారంగా ఏర్పడ్డారు. సిఐటియు పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.హనుమంత్‌రెడ్డి మద్దతుగా మాట్లాడారు. అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.ఐదు లక్షలు ఇవ్వాలని కోరారు. అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ పల్నాడు జిల్లా కార్యదర్శి జి.మల్లీశ్వరి, కోశాధికారి ఎఎల్ ప్రసన్నకుమారి, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి సారమ్మ, వందన, సిఐటియు పట్టణ అధ్యక్షులు ఎ.ఆంజనేయులు, నాసర్‌బి, పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మాచర్ల

తహశీల్దార్ కార్యాలయం వద్ద గురజాల ఆర్‌డిఒ రమణకాంత్‌రెడ్డిని అంగన్వాడీలు కలిసి వినతిపత్రాన్ని ఇచ్చారు. సమ్మెకు టిడిపి మహిళా నాయకులు కృష్ణవేణి, బి.రాజేశ్వరి, జన విజ్ఞాన వేదిక నాయకులు కేళం ఆదినారాయణ, జెవికెఎస్ ప్రసాదు, ఆయేషాసుల్తానా సంఘీభావం తెలిపారు. ఉషారాణి, రుక్మిణి, మహాలక్ష్మి, పద్మావతి, శివపార్వతీ, జిజిభాయ్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పెదకూరపాడు

తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేసి తహశీల్దార్ జియాకు వినతి పత్రాన్ని అందించారు.

ప్రజాశక్తి-ఈపూరు

మండల కేంద్రమైన ఈపూరులోని ఐసిడిఎస్ ప్రాజెక్టు వద్ద ఈపూరు, బొల్లాపల్లి ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు సమ్మె శిబిరాన్ని కొనసాగించారు. మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి గుంటూరు మల్లేశ్వరి మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం అందరూ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం స్పందించే వరకూ సమ్మె కొనసాగుతుందని స్పష్టం చేశారు. సిఐటియు అధ్యక్షులు కె.హనుమంతురెడ్డి, అంగన్వాడీలు పాల్గొన్నారు.


వినుకొండ



మాచర్ల


పెదకూరపాడు

ప్రజాశక్తి
గుంటూరు
శుక్రవారం 15 డిసెంబర్ 2023

అంగన్వాడీల సమ్మెకు విశాల మద్దతు

- 3వ రోజుకు చేరిన ఆందోళన

- వినూత్న నిరసన, మానవహారం

ప్రజాశక్తి-గుంటూరు

వేతనాల పెంపు, గ్రాట్యుటీ అమలు తదితర సమస్యల పరిష్కారానికి అంగన్‌వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె 3వ రోజుకు చేరుకుంది.గురువారం కలెక్టరేట్ ఎదుట ఏర్పాటు చేసిన సమ్మె శిబిరాన్ని సిపియం, టిడిపి, జనసేన పార్టీల నాయకులు, వివిధ కార్మిక, ప్రజా సంఘాల నాయకులు సందర్శించి మద్దతు తెలిపారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరించాలని ఈ సందర్భంగా నాయకులు కోరారు. తొలుత అంగన్‌వాడీలు మోకాళ్లపై నిలుచొని నిరసన తెలిపారు. అనంతరం కలెక్టరేట్ ప్రధాన గేటు ఎదుట మానవహారం ఏర్పాటు చేశారు. అంగన్‌వాడీ కేంద్రాలను సచివాలయ సిబ్బంది, వాలంటీర్లతో నిర్వహించాలనే ప్రభుత్వ ప్రకటనను నిరశిస్తూ ఐసిడిఎస్ పీడీ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. సమ్మెకు మద్దతుగా కోల్డ్ స్టోరేజి వర్కర్ల యూనియన్ తరపున రూ.5వేలు, ఎల్ఐసి యనియన్ నాయకులు రూ.2వేలు, ఎస్ఎఫ్ఐ నాయకులు రూ.500లు ఫండ్ అందచేశారు. ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(సిఐటియు) నగర ప్రధాన కార్యదర్శి టి.రాధ అధ్యక్షతన జరిగిన సమ్మె శిబిరంలో సిపియం జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ ప్రస్తుత ధరలతో పోల్చితే కనీస వేతనం రూ.26వేలు ఉంటేనే జీవనం సాధ్యమవుతుందని, కానీ ప్రభుత్వం అంగన్‌వాడీ కార్యకర్తకు రూ.11500లు, హెల్పర్‌కు రూ.7వేలు మాత్రమే ఇస్తున్నారన్నారు. తెలంగాణ కంటే అదనంగా వేతనం ఇస్తామని వాగ్దానం చేసి, ఇప్పుడు ఒక్కపైసా కూడా పెంచం అని చెప్పటం సరికాదన్నారు. అన్ని రకాల ధరలూ పెరిగితే ఎలా బ్రతకాలని ప్రశ్నించారు. స్కీమ్ వర్కర్లకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరారు. సమ్మె పట్ల అధికార పార్టీ నాయకులు దుర్భాషలాడటంపై మాట్లాడటం సరికాదని, కార్మికులతో పెట్టుకుంటే పుట్టగతులు ఉండవని హెచ్చరించారు. టిడిపి గుంటూరు పార్లమెంట్ అధ్యక్షులు తెనాలి శ్రావణ్‌కుమార్, నగర అద్యక్షులు డేగల ప్రభాకర్ మద్దతు తెలిపారు. శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ అంగన్‌వాడీలు గొంతెమ్మ కోర్కెలు కోరట్లేదన్నారు. పేద గర్భిణులు, బాలింతలు, శిశువులకు సేవలు అందిస్తున్న అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరిస్తే అవి సమాజ అభివృద్ధికి దోహదం చేస్తాయన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. జనసేన జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యల పరిష్కారం అయ్యేంత వరకూ అండగా ఉంటామని చెప్పారు. సిఐటియు రాష్ట్ర కార్యదర్శులు డి.రమాదేవి, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దీప్తి మనోజ మాట్లాడుతూ సచివాలయ సిబ్బందితో సెంటర్లను తెరిపించాలని ప్రయత్నిస్తే పెద్ద ఎత్తున ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. ఆర్.వి.నరసింహారావు మాట్లాడుతూ రాష్ట్రంలో 653 ప్రాజెక్టుల పరిధిలో సమ్మె విజయవంతంగా సాగుతుందన్నారు. సమ్మె మొదటి రోజు చర్చలకు పిలిచి ప్రధాన సమస్యలు తప్ప మిగిలిన సమస్యలు పరిష్కరిస్తామని చెప్పటం విడ్డూరంగా ఉందన్నారు. ప్రధాన సమస్యలు పరిష్కరించకుండా సమ్మె విరమించటం సాధ్యం కాదని నాయకులు తేల్చి చెప్పారన్నారు. సమ్మెకు అవాజ్ జిల్లా అధ్యక్షులు ఎస్.కె.భాషా, బ్యాంక్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ నాయకులు సాంబశివరావు, కోల్డ్ స్టోరేజి వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి గోవిందు, ఐద్వా జిల్లా కార్యదర్శి ఎల్.అరుణ, ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్షులు నరసింహ, జిల్లా గరల్స్ కన్వీనర్ సుచరిత, ఆలిండియా ప్రోగ్రెసివ్ ఫోరం కన్వీనర్ హనుమంతరెడ్డి, ఎలక్ట్రిసిటీ ఉద్యోగుల సంఘం నాయకులు రాంబాబు, మెడికల్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సలీం పాల్గొని సంఘీభావం తెలిపారు. యూనియన్ నాయకులు కె.శ్రీనివాస్, బి.ముత్యాలరావు చిన వెంకాయమ్మ, పద్మ, రమణ, వేదవతి తదితరులు పాల్గొన్నారు.

పెదనందిపాడు : పెదనందిపాడులో దీక్షలకు నల్లమడ రైతు సంఘం నాయకులు కొల్లా రాజమోహనరావు మద్దతు తెలిపారు.

ప్రజాశక్తి-తాడేపల్లి : అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని తాడేపల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద చేస్తున్న సమ్మె శిబిరానికి టిడిపి తాడేపల్లి రూరల్ మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి కొల్లి శేషు, టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దోప్పలపూడి జ్యోతిబాస్, ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దొంతిరెడ్డి శ్రీనివాసకుమారి, ఐద్వా పట్టణ కార్యదర్శి పి.గిరిజ, తదితరులు మద్దతు తెలిపారు.

సమ్మె ప్రజాశక్తి - మేడికొండూరు : ఎడికొండూరు సెంటర్లో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మూడో రోజు సమ్మెకు సిఐటియు, ఆవాజ్ సంఘం, ఏఐటియుసి రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు ,మండల జనసేన నాయకులు సంఘీభావం తెలిపారు. గుంటూరు జిల్లా సిఐటియు నాయకులు బి లక్ష్మణరావు ప్రసంగించారు.

వట్టిచెరుకూరు : మండల కేంద్రము లో అంగన్వాడీ నిరవధిక సమ్మె శిబిరము లో మొకాళ్ళ పై నిరసన... మండల కార్యదర్శి నవరత్నమణి నాయకులు ధనలక్ష్మి, అనురాధ తదితరులు నాయకత్వం వహించారు.

ప్రజాశక్తి-తెనాలిరూరల్ : స్థానిక వివిఎస్సార్ కళాశాల ఎదురుగా నిర్వహించిన నిరవధిక సమ్మెకు సిఐటియు పూర్తి స్థాయిలో మద్దతు తెలుపుతుంది. తెనాలి మండలంలోని కార్యకర్తలు, ఆయాలతో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. జిల్లా అధ్యక్షులు కొల్లిపర బాబుప్రసాద్, యూనియన్ గౌరవాధ్యక్షులు హుస్సేన్ వలి, యూనియన్ అధ్యక్షులు అనురాధ, కార్యదర్శి ఎవిఎన్ కుమారి, తదితరులు పాల్గున్నారు.

ప్రత్తిపాడు : ప్రత్తిపాడు మండల కేంద్రంలో అంగన్వాడీ నిరవధిక సమ్మె శిబిరము లో మూడోరోజు ప్రత్తిపాడు ప్రాజెక్టు కార్యదర్శి ఏ పద్మ ప్రసంగించారు.

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్ :పొన్నూరు పట్టణం లో ఎమ్మార్వో ఆఫీస్ ఎదురుగా ఉన్న ప్రాంగణంలో గురువారం సిఐటియు పొన్నూరు మండల కార్యదర్శి నిమ్మకూరు రమేష్ బాబు ఆధ్వర్యంలో జరిగింది.

ఫిరంగిపురం : కనీస వేతనం 26 వేలు, రిట్కైర్డ్ బెనిఫిట్స్, పెన్షన్ మొదలైన సమస్యలు పరిష్కారానికి అంగన్వాడీ వర్కర్లు, హెల్పర్లు యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఫిరంగిపురం మండలం లో 3 రోజు సమ్మె శిబిరము కు సిఐటియు జిల్లా కార్యదర్శి బి లక్ష్మణరావు,ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి యం.ఏ.చిష్టి, ఫిరంగిపురం ప్రాజెక్టు కార్యదర్శి పి.ధనలక్ష్మి హాజరై అంగన్వాడీ సమస్యల పరిష్కారం అయ్యేవరకు ఆందోళన కొనసాగిస్తామని హెచ్చరించారు.

ప్రజాశక్తి- పెదకాకాని రూరల్ :అంగన్వాడీ వర్కర్స్ అండర్ హెల్పర్స్ సమస్యలను పరిష్కరించే వరకు ఆందోళన కొనసాగిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు అన్నారు. మండల కేంద్రమైన పెదకాకాని సెంటర్లో అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో మూడవరోజు చేస్తున్న శిబిరం వద్దకు ముఖ్య అతిథిగా విచ్చేశారు. కార్యక్రమంలో నాయకులు ఎన్ శివాజి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - దుగ్గిరాల: అంగన్ వా డీల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు డిమాండ్ చేశారు. దుగ్గిరాల మండల కేంద్రం వద్ద అంగన్వాడీలు చేస్తున్న సమ్మె శిబిరాన్ని సందర్శించి ఆయన సంఘీభావం తెలియజేశారు. దీక్షా శిబిరానికి టిడిపి, జనసేన నాయకులు మద్దతు తెలిపారు.

ప్రజాశక్తి - తుళ్లూరు

అంగన్వాడీల సమ్మె గురువారంతో మూడవ రోజుకు చేరింది.సమ్మెకు సిఐటియు రాజధాని డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎం రవిఎం భాగ్యరాజు మద్దతు తెలిపారు.అంగన్వాడీల సమ్మెకు మండల టిడిపి నాయకులు మద్దతు తెలిపారు.

ప్రజాశక్తి మంగళగిరి

అంగన్వాడీల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు ఉద్యమిస్తామని, ప్రభుత్వం బెదిరిస్తే బెదిరిపోమని సిఐటియు రాష్ట్ర నాయకులు ఆర్.వి నరసింహారావు అన్నారు. అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంబేద్కర్లో సెంటర్లో చేస్తున్న నిరవధిక సమ్మె మూడో రోజు చేరింది. అక్కడనుండి ప్రదర్శనగా ఐసిడిఎస్ కార్యాలయానికి చేరుకొని ధర్నా నిర్వహించారు కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు ఎస్ ఎస్ చెంగయ్, సిఐటియు పట్టణ కార్యదర్శి వై కమలాకర్, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. బాలకృష్ణ, అంగన్వాడి యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తాడికొండ :

విజయనగరం జిల్లా బొబ్బిలి ఎమ్మెల్యే చిన్న అప్పలనాయుడు చేసిన ఆరోపణలు సరికాదు అని అంగన్వాడి వర్కర్లు హెల్పర్లు మండిపడ్డారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తాడికొండ పోలీస్ స్టేషన్ సమీపంలో అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు చేస్తున్న సమ్మె గురువారానికి మూడవ రోజుకు చేరింది శాంతియుతంగా నిరసనలు తెలియజేస్తుంటే తమపై శాసనసభ్యులు ఎందుకు అక్కస్సు వెళ్లగక్కుతున్నారని విమర్శించారు.


గుంటూరులో మానవహారం



తెనాలిలో


దుగ్గిరాలలో


మేడికొండూరులో


మంగళగిరిలో


పెదకాకానిలో


తాడేపల్లిలో

పెదనందిపాడులో



పొన్నూరులో

తుళ్లూరులో


తాడికొండలో



ప్రత్తిపాడులో


ఫిరంగిపురంలో



న్యూ చిట్యాలలో నూతన సచివాలయం

ప్రజాశక్తి-బెల్లంకొండ

ప్రతి పౌరుడికి ప్రభుత్వ సేవలను చేరువ చేసేందుకే ప్రతి గ్రామంలో సచివాలయాలు నిర్మిస్తున్నామని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. బెల్లంకొండ మండలం న్యూ చిట్యాలలో రూ.40 లక్షలతో నిర్మించిన నూతన సచివాలయ భవనాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. శంకరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో ప్రభుత్వ సేవలు అందాలంటే ప్రభుత్వ కార్యాలయాలు, అధికారుల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేదని విమర్శించారు. జగన్ పాలనలో ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు అధికారులే ప్రతి గడపకు వెళ్తున్నారన్నారు.

17న పెన్షనర్ల దినోత్సవం

ప్రజాశక్తి - వినుకొండ

ఆల్ ఇండియా పెన్షనర్ల దినోత్సవం సందర్భంగా ఈ నెల 17న వినుకొండ విశ్రాంత ఉద్యోగుల సంఘ భవనంలో పెన్షనర్ల దినోత్సవం,16వ వార్షిక సమావేశాలు నిరహించనున్నట్లు పెన్షనర్ల సంఘం ప్రధాన కార్యదర్శి కాళ్ల కృష్ణమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. 75 ఏళ్ళు నిండిన పెన్షనర్ల దంపతులు 30 మందికి శాలువా, మెమెంటోలతో సన్మాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వినుకొండ నియోజకవర్గం లోని ఐదు మండలాల పెన్షనర్లు అందరూ హాజరుకావాలని కోరారు.

ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు

ప్రజాశక్తి-నకరికల్లు



ఎరువులను అధిక ధరలకు విక్రయాలు నిర్వహిస్తే దుకాణదారుడు పై చట్టపరమైన చర్యలు తప్పవని మండల వ్యవసాయ శాఖ అధికారి కె.దేవదాస్ హెచ్చరించారు. మండల కేంద్రమైన నకరికల్లులోని శ్రీలక్ష్మి ప్రసన్న ఏజెన్సీ ఎరువుల దుకాణాన్ని గురువారం ఆయన తనిఖీ చేశారు.దేవదాసు మాట్లాడుతూ విక్రయ రశీదుపై అమ్మిన వారి సంతకం, కొనుగోలు చేసిన ఎరువులు, లాట్ నెంబర్, రైతు సంతకం, తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు.

కొచ్చర్లలో పంట కోత ప్రయోగం

ప్రజాశక్తి-ఈపూరు

పంట కోత ప్రయోగం ద్వారా పంట దిగుబడి అంచనా వస్తుందని ఏఓ ఆర్ రామారావు తెలిపారు. మండలంలోని కొచ్చర్ల గ్రామంలో గురువారం రైతు అయినాల పూర్ణచంద్రరావు వరి పొలంలో వ్యవసాయ శాఖ సిబ్బందితో అర సెంటు విస్తీర్ణంలో పంట కోత ప్రయోగం చేయగా 22.300 కేజీల దిగుబడి వచ్చిందని చెప్పారు. దీని ప్రకారం ఒక ఎకరాకు 49 బస్తాలు దిగుబడి వస్తుందని ,తుపాను ప్రభావంతో కొంత దెబ్బతిన్నప్పటికీ 40 బస్తాలు దిగుబడి వచ్చే అవకాశం ఉందని ఏవో తెలిపారు. గ్రామ వ్యవసాయ సహాయకులు కిషోర్ పాల్గొన్నారు.

'ఎస్సీల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వం'

ప్రజాశక్తి-అమరావతి

ఎస్సీల హక్కులను వైసీపీ ప్రభుత్వం కాలరాస్తుందని పల్నాడు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంటా గోపి అన్నారు. మండల పరిధిలో లింగాపురం గ్రామంలో గురువారం పల్నాడు జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గంటా గోపి ఆధ్వర్యంలో యూత్ జోడో బూత్ జోడో కార్యక్రమం నిర్వహించారు.

జాబ్‌మేళాకు విశేష స్పందన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నవోదయం నోడల్ అధికారులు జిల్లా కలెక్టరేట్ లోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్పందన సమావేశ మందిరంలో నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. జిల్లా వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ యువత అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరుతూ అధికారులకు దరఖాస్తులు అందజేశారు. జిల్లా రెవెన్యూ అధికారి వినాయకం పలువురు విద్య, ఉద్యోగం, వ్యాపారం, బ్యాంకు రుణాల కోసం వచ్చిన దరఖాస్తులు స్వీక రించారు. ఉద్యోగాలు కోసం దరఖాస్తు చేసుకున్న వారు జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ చేతుల మీదుగా నియామక పత్రాలను అందుకున్నారు. కార్య క్రమంలో నవోదయం అధికారి ఓబుల్ నాయుడు, నోడల్ ఆఫీసర్ సంజీవ్ రావు, పలువురు ఎంపీడీవోలు, సచివాలయ సిబ్బంది, కలెక్టరేట్ స్టాఫ్, ఆయా కంపెనీల ప్రతినిధులు తదిరులు హాజరయ్యారు. మొత్తం 260 అప్లికేషన్లు స్వీకరించినట్లు సచివాలయ కమాండ్ కంట్రోల్ సిబ్బంది తెలిపారు. జిల్లా నలు మూలల నుండి ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పన కోసం తరలివచ్చిన యువతకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, పల్నాడు శాఖ ఉచిత భోజనాలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో డిడిఒ మహాలక్ష్మి, నవోదయం అధికారి ఓబుల్ నాయుడు, నోడల్ అధికారి సంజీవ రావు, ఆయా శాఖల ప్రతినిధులు, బ్యాంకర్లు, కమాండ్ కంట్రోల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

సిఐగా బాధ్యతలు స్వీకరించిన ఎ.భాస్కర్

ప్రజాశక్తి - నరసరావుపేట



ఎస్పీ రవిశంకర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన సిఐ భాస్కర్

ఇటీవల జరిగిన సాధారణ బదిలీలో భాగంగా పల్నాడు జిల్లా సిసిఎస్‌లో సిఐగా విధులు నిర్వహిస్తున్న ఎ.భాస్కర్ నరసరావుపేట రెండో పట్టణ సిఐగా బదిలీపై వచ్చి గురువారం విధులకు హాజరయ్యారు.అనంతరం నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిని, పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. గతంలో పల్నాడు జిల్లాలోని చిలకలూరిపేట రూరల్ ,నాదెండ్ల పోలీస్ స్టేషన్లలో సబ్ ఇన్‌స్పెక్టర్ గా విధులు నిర్వహించి 2023 ఆగస్టులో ఇన్‌స్పెక్టర్‌గా ప్రమోషన్ పొంది పల్నాడు జిల్లాలో సిసిఎస్ విభాగం లో సిఐ గా పనిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల రక్షణ, శాంతి భద్రతల పరిరక్షణ కోసం పాటు పడతానని చెప్పారు. సమర్థవంతంగా నిధులు నిర్వహించి రెండో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు ఏ అవసరం వచ్చిన అందుబాటులో ఉంటానని అన్నారు.

జాబ్ కేలండర్ హామీ ఏమైంది? : టిడిపి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



మాట్లాడుతున్న కుమ్మెత కోటిరెడ్డి

ప్రతి ఏడాది జనవరిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ప్రభుత్వ రంగంలో ఉన్న కొలువులను భర్తీ చేస్తామని యువతకు ఇచ్చిన హామీ ఏమైందని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని తెలుగు యువత పల్నాడు జిల్లా అధ్యక్షులు కుమ్మెత కోటిరెడ్డి సూటిగా ప్రశ్నించారు. స్థానిక టిడిపి పార్లమెంట్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కోటరెడ్డి మాట్లాడుతూ తెలుగు యువత ఆధ్వర్యంలో నిరుద్యోగ యువత రోడ్డెక్కి ఆందోళన కార్యక్రమాలు చేపడితే తప్పులు తడకగా మొక్కు బడిగా స్పష్టత లేని జాబ్ క్యాలెండర్ విడుదల చేశారన్నారు. అధికారంలోకి వచ్చి ఐదేళ్లు పూర్తి కావొస్తున్నా జాబ్ క్యాలెండర్ మాత్రం లేదని, రాష్ట్రంలో చదువుకున్న, నిరుద్యోగ యువతను ముఖ్యమంత్రి దారుణంగా మోసం చేశారని విమర్శించారు. నిరుద్యోగుల ఆత్మహత్యలు చూసైనా ముఖ్యమంత్రి స్పందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో తెలుగు మహిళా రాష్ట్ర అధికార ప్రతినిధి కె.లక్ష్మీ, తెలుగు యువత నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాసరెడ్డి, తెలుగు యువత పట్టణ నాయకులు పి.వంశీ పాల్గొన్నారు.



ధూళిపాళ్ల నరేంద్ర పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు రోడ్డులోని సంగం డైరీ పాల శీతిలీకరణ కేంద్రం లో గురువారం సంగం డైరీ చైర్మన్ పొన్నూరు మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ 56 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నరసరావుపేట మేనేజర్ తేలప్రోలు వీరేంద్ర కుమార్ కుమార్ మాట్లాడుతూ పాడి పరిశ్రమకు రైతులకు అన్ని విధాలుగా సంగం డైరీ ద్వారా పాడి పరిశ్రమ అభివృద్ధికి అనేక రాయితీలు ఇచ్చి ప్రోత్సహించడంతో పాటు లక్షలాది మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారని కొనియాడారు. అనంతరం ఎపి పాల ఉత్పత్తి దారుల సహకార సంఘం వేతన కార్యదర్శిలు, వర్కర్ల యూనియన్ సర్వసభ్య సమావేశం జరిగింది. సమావేశానికి యూనియన్ నాయకులు సాగి రామారావు అధ్యక్షత వహించారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నాగుమోతు రామారావు చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలూరి రామారావు మాట్లాడారు. నరసరావుపేట బ్రాంచ్ కార్యదర్శి అన్నపురెడ్డి సుబ్బారెడ్డి, కోఆర్డినేటర్ భూపతి దేవ్ పాల్గొన్నారు.

బీమా నగదు పంపిణీ

రొంపిచర్ల మండలం కొనకంచివారిపాలెంకు చెందిన రైతు పొనుగోటి సాంబశివరావు అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన విషయం తెలిసిందే. రైతు సాంబశివరావు సంగం డైరీ పాల ఉత్పత్తి దారుడు కావడంతో డైరీ పరంగా ఉన్న బీమా కింద రూ.50 వేలు, బోనస్ నగదు రూ.10 వేల చెక్కులను భార్య పొనుగోటి నాసరమ్మకు మేనేజర్ టి. వీరేంద్ర కుమార్ గురువారం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సహకార సంఘం అధ్యక్షులు కార్యదర్శిలు పాల్గొన్నారు.



గ్రామీణ డాక్ సేవక్‌ల సమస్యలను వెంటనే పరిష్కరించండి

ప్రజాశక్తి-మాచర్ల

క్షేత్ర స్థాయిలో పోస్టల్ సేవలు అందించే గ్రామీణ డాక్(పోస్టల్) సేవక్స్ సమస్యలను వెంటనే కేంద్ర ప్రభుత్వం ప్రస్తుత పార్లమెంట్ సమావేశాలలోనే పరిష్కారం చేయాలని సంఘ సర్కిల్ కార్యదర్శి ఎస్.యోగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 7వ వేతన కమిటీలో అమలు కాని అంశాలపై ప్రభుత్వం చర్చల పేరుతో కాలయాపన చేస్తున్న నేపథ్యంలో జిడిఎస్‌లు చేపట్టిన నిరవధిక సమ్మె మాచర్ల పట్టణంలో కూడా కొనసాగుతోంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన నిరసన శిబిరంలో యోగేశ్వరరావు మాట్లాడుతూ జిడి ఎస్‌లకు సర్వెంట్ హోదా ఇచ్చి, వారికి 8 గంటల పని గం టలను అమలు చేయాలన్నారు. టార్గెట్స్, మేళాల రూపంలో జిడిఎస్ ఉద్యోగులపై వేధింపులను ఆపివేయాలన్నారు. డివిజన్ కార్యదర్శి పి ఆజయ్‌కుమార్ మాట్లాడుతూ జిడిఎస్ ఉద్యోగులకు 12, 24, 36 అదనపు సర్వీసు ఇంక్రిమెంట్లు ఇచ్చి గ్రూప్ ఇన్సూరెన్స్‌ను రూ.5 లక్షలకు, గ్రాట్యుటీ రూ.5 లక్షలకు పెంచాలన్నారు. తమ సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఆందోళన కొనసాగుతుందని చెప్పారు. కార్యక్రమంలో బ్రాంచీ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌డి రామారావు, ఎస్ఎల్ చెన్నకేశవరావు, నాయకులు పి సుష్మ, ఎస్ శ్రీజ, సిహెచ్ లావణ్య, ఎ అనుషా, ఎస్ నవీనా, పి శ్రీలక్ష్మీ పాల్గొన్నారు.



ఆర్అండ్‌బి డిప్యూటీ ఇంజనీర్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న న్యాయవాదులు

వినుకొండ - అద్దంకి రోడ్డు నిర్మించండి

ప్రజాశక్తి - వినుకొండ

వినుకొండ నుండి అద్దంకి వెళ్లే రోడ్డు మార్గం గత కొన్ని సంవత్సరాలుగా గుంతలు ఏర్పడి అధ్వానంగా ఉందని, వెంటనే రోడ్డు నిర్మాణం చేపట్టాలని న్యాయవాదులు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆర్అండ్‌బి డిప్యూటీ ఇంజినీర్‌కు గురువారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాది గాలి నాగరాజు, మద్దుల నారాయణ రెడ్డి వరగాని శివశంకర్ బాబు చౌదరి మాట్లాడుతూ ఈ మార్గంలో చాలాసార్లు ప్రమాదాలు జరిగి పలువురు ప్రాణాలు కోల్పోయారన్నారు. రోడ్డు అధ్వానంగా ఉన్న విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం లేదని, కనీసం గుంతలు కూడా పూడ్చటం లేదని అన్నారు. ఈ విషయమై కోర్టులో కేసు ఫైల్ చేసి న్యాయపోరాటం చేస్తామని న్యాయవాది నక్క రమణారావు చెప్పారు.

కాంగ్రెస్ బిసి సెల్ సమావేశం

ప్రజాశక్తి - చిలకలూరిపేట

సనాతన భారతీయ కళలను చేతి వృత్తులుగా మార్చుకొని దేశాభివృద్ధి కోసం పాటుపడుతున్న వారే వెనుకబడిన తరగతుల వారని జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షుడు పూర్ణచంద్రరావు అన్నారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిలకలూరిపేట నియోజకవర్గంలోని పట్టణం తోపాటు మూడు మండలాలలో కాంగ్రెస్ బీసీ విభాగాలను ఏర్పాటు చేయాలని సమావేశం నిర్వహించినట్లు చెప్పారు. సమావేశానికి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎం.ప్రసన్న అధ్యక్షత వహించారు. తొలుత మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ మైనారిటీ విభాగం అధ్యక్షుడు షేక్ బాషా, నియోజకవర్గ ఇంచార్జ్ ఎం.రాధాకృష్ణ మాట్లాడారు.

ప్రజాశక్తి 7
గుంటూరు జిల్లా
శుక్రవారం 15 డిసెంబర్ 2023

పేదలకు ఇళ్ల స్థలాలు, పట్టాల కోసం

రేపటి నుండి ఆందోళనలు

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

మంగళగిరి నియోజకవర్గంలో పేదలకు ఇళ్ల స్థలాలు, ఇళ్ల పట్టాలు ఇవ్వాలని కోరుతూ ఈనెల 16వ తేదీ నుండి 19వ తేదీ వరకు, మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్యాలయం వద్ద జరుగు ఆందోళనలను జయప్రదం చేయాలని సిపిఎం తాడేపల్లి మండల సీనియర్ నాయకులు జొన్న శివ శంకరరావు అన్నారు. గురువారం రాత్రి ఎంటిఎంసి పరిధిలోని కొలనుకొండ గంగానమ్మపేటలో విస్తత ప్రచార కార్యక్రమం జరిగింది. సిపిఎం కొలనుకొండ గ్రామ శాఖ కార్యదర్శి కాట్రగడ్డ శివన్నారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శివశంకరరావు మాట్లాడుతూ తాడేపల్లి మండలంలోని కొలనుకొండ, వడ్డేశ్వరం, కుంచనపల్లి, మెల్లంపూడి తదితర గ్రామాలలో ఇల్లు లేని నిరుపేదలు అనేకమందిఉన్నారని అన్నారు. పిడబ్ల్యుడి కాల్వ కట్టల పైన, కొండ పోరంబోకు, చెరువు పోరంబోకు స్థలాలలో నివాసం ఉంటున్న పేదలకు గత పాలక, ప్రతి పక్షాలు ఇళ్ల స్థలాలు, ఇళ్ల పట్టాలు ఇవ్వకుండా తాత్సారం చేస్తున్నారని ఆవేదన చెందారు.

ప్రధానంగా కొలనుకొండ, వడ్డే శ్వరం అసైన్డ్ భూమిలో, స్థలాలలో నివాసం ఉండే పేదల ఇళ్లకు పట్టాలు ఇవ్వాలని సిపిఎం డిమాండ్ చేస్తోందన్నారు. అదే విధంగా కుంచనపల్లి నుండి, చిర్రావూరు వరకు పిడబ్ల్యుడి కట్టల పై నివాసం ఉండే పేదల ఇళ్లకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దశలవారీగా జరిగే సిపిఎం ఆం దోళన కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వామ్యం కావాలని పిలుపు నిచ్చారు. సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి దొంతిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ మంగళగిరిలో ఆం దోళన కార్యక్రమం అనంతరం 20వ తేదీన మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో కె.బాబు, కోటేశ్వరరావు, గంగానమ్మపేట కాలనీ వాసులు పాల్గొన్నారు.


కొలనుకొండ గంగానమ్మపేటలో మాట్లాడుతున్న జొన్న శివశంకరరావు, దొంతి రెడ్డి వెంకటరెడ్డి తదితరులు



ఘనంగా విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం

ప్రజాశక్తి - చేబ్రోలు

విభిన్న ప్రతిభావంతుల దినోత్సవ వేడుకలను గురువారం చేబ్రోలు మండలంలోని కొత్తపేట భవిత కేంద్రం వున్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా నిర్వహించినట్లు ప్రత్యేక ఉపాధ్యాయురాలు జి.అనురాధ తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి ఏవి హెచ్ ప్రసాద్,మండల విద్యాశాఖ అధికారి-2 ఆర్.సుబ్బారావు మాట్లాడారు. క్రీడా పోటీ ల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. కొంతమంది విద్యార్థులకు సిడబ్ల్యుఎస్ఎన్ పిల్లలకు సదరం సర్టిఫికెట్లు, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ కిట్లను ఇచ్చారు. కార్యక్రమంలో కవిత ప్రత్యేక ఉపాధ్యాయురాలు జి అనురాధ,ప్రత్యేక ఉపాధ్యాయుడు జి.రాజేష్ పాల్గొన్నారు.


రోటరీ క్లబ్ బృందాన్ని అభినందిస్తున్న ఫెడరేషన్ సభ్యులు

రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం సేవలు అభినందనీయం

ప్రజాశక్తి- తెనాలి

సామాజిక సేవా దక్పథంతో రోటరీ క్లబ్ ఆఫ్ తెనాలి వైకుంఠపురం చేస్తున్న సేవలు గొప్పవని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు కనపర్తి రత్నాకర్ అన్నారు. స్థానిక క్లబ్ కార్యాలయంలో ఏపీడబ్ల్యుజేఎఫ్ తెనాలి డివిజన్ ఆధ్వర్యంలో క్లబ్ సభ్యుల అభినందన సభ జరిగింది. ఫెడరేషన్ తెనాలి నియోజకవర్గ అధ్యక్షులు అంబటి శ్యామ్ సాగర్ అధ్యక్షత అధ్యక్షతన జరిగిన సభలో రత్నాకర్ మాట్లాడుతూ 2024 సంవత్సరానికి గాను ఫెడరేషన్ సభ్యులు 34మందికి పోస్టల్ శాఖ అందిస్తున్న ప్రమాద బీమాకు రోటరీ క్లబ్ సహకారంతో ఇన్సూరెన్స్ మొత్తాన్ని క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ కన్నెగంటి మురళి ద్వారా చెల్లించడంపై కతజ్ఞతలు తెలిపారు. ఫెడరేషన్ డివిజన్ అధ్యక్షులు మంచికలపూడి రవికుమార్ మాట్లాడుతూ జర్నలిస్టుల పట్ల ఎంతో సానుకూల దృక్పథంతో క్లబ్ వ్యవహరించిందని, క్లబ్ బృందానికి ధన్యవాదాలు తెలిపారు. రోటరీ క్లబ్ అధ్యక్షులు పావు లూరి రాంబాబు, క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ కన్నెగంటి మురళీ కృష్ణ, రోటరీ క్లబ్ సెక్రెటరీ నల్లూరి వెంకేశ్వర్లరావు, కోగంటి శ్రీనివాసరావు, డి.మురళీ కృష్ణ, కటారి చేతన్ రాజ్, క్లబ్ పూర్వ అధ్యక్షులు ఈదర వెంకట పూర్ణచంద మాట్లాడారు. అనంతరం పోస్టల్ ప్రమాద బీమా బాండ్ల ప్రతులను ఫెడరేషన్ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు పి.పున్నయ్య, ఎం. సుబ్బారావు, జి.ప్రభాకరరావు, బి.సురేష్ బాబు, ఎస్ ఎస్ జహీర్, ఎన్‌జె శామ్యూల్, జి.ప్రకాశరావు, ఎ.సాంబశివరావు, సిహెచ్ చంద్రశేఖర్, ఎం. శ్రీకాంత్, బి.చంద్రమోహన్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమం మంగళగిరి మండలంలోని రామచంద్రాపురంలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి లు గురువారం ప్రారంభించారు. ఏ రైతు కూడా తన పంటని కనీస మద్దతు ధర కన్నా తక్కువ కు అమ్ముకోవాల్సిన అవసరం లేకుండా దళారులు, మధ్యావర్తుల ప్రమేయం లేకుండా రైతుభరోసా కేంద్రాలు ధాన్యం కొనుగోలు కేంద్రాలు గా పనిచేస్తాయని తెలిపారు. అలాగే రైతులు ఇబ్బంది పడకుండా చూడాలని అధికారులకు మురుగుడు హనుమంతరావు తెలిపారు. గంజి చిరంజీవి మాట్లాడుతూ ప్రతి, వరి సాగు చేసే రైతులు ఈ అవకాశం వినియోగించు కోవాలని కోరారు. కార్యక్రమం లో దుగ్గిరాల సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, మంగళగిరి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు జి. శ్రీనివాసరెడ్డి, మంగళగిరి మండల వ్యవసాయ అధికారి జడ్. శైలజా రాణి, విఎఎలు ప్రశాంత్, రాజేశ్వరి పాల్గొన్నారు.


రామచంద్రాపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మురుగుడు హనుమంతరావు

గంజి చిరంజీవిని కలిసిన పద్మశాలి బహుతమ సంఘం ప్రతినిధులు

ప్రజాశక్తి-మంగళగిరి

వైసిపి మంగళగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా నియమితులైన గంజి చిరంజీవిని గురువారం మంగళ గిరి పట్టణ పద్మశాలి బహుతమ సంఘం వారు ప్రత్యేకంగా కలిసి అభినందించారు. పూల బొకేలు అందజేసి శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ పద్మశాలి, చేనే తలను గుర్తించి తమకు మంచి ప్రాధాన్యతనిస్తూ, మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ గా యువ నాయకుడు గంజి చిరంజీవికి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి గుర్తించినందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రత్యేక ధన్య వాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. 2024 ఎన్నికలలో మంగళగిరి చేనేతలు అందరం ఏకమై నియోజకవర్గ బిసి సంఘాల్ని మొత్తాన్ని ఏకతాటిపై నడిపించి చిరంజీవిని గెలిపించే బాధ్యత తీసుకుంటామని అన్నారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు చింతిక్రింది కనకయ్య, ప్రధాన కార్యదర్శి దామర్ల కుభేరశ్వమి, సహాయ కార్యదర్శి రామ నాథం పూర్ణ చందర్ రావు, కోశాధికారి గంజి రవీంద్రనాథ్, జొన్నాదుల బిక్షారావు, తిరువీధుల కిరణ్, బిట్రా భాస్కర్, గుండా మధు, సికె హై స్కూల్ ప్రిన్సిపల్ జనం పాండురంగారావు పాల్గొన్నారు.


గంజి చిరంజీవిని సత్కరిస్తున్న పద్మశాలి సంఘ నాయకులు



స్పిన్నింగ్ మిల్ కార్మికులకు ఉచిత కంటి, దంత వైద్యశిబిరాలు

ప్రజాశక్తి - చేబ్రోలు

శ్రీ లలిత పరమేశ్వరి స్పిన్నింగ్ మిల్ లో గురువారం ఉచిత కంటి మరియు దంత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి కార్మికులకు ఉచితంగా మందుల పంపిణీ చేయటం చేసినట్లు హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కంచర్ల బుల్లిబాబు తెలిపారు.మండలంలోని నారాకోడూరు శ్రీ లలిత పరమేశ్వరి స్పిన్నింగ్ మిల్స్ ప్రైవేటు లిమిటెడ్ లో హెల్ప్ ఫౌండేషన్ (సత్తనపల్లి) నేత్రాలయ ఐ కేర్ (తెనాలి) శివ డెంటల్ కేర్ మల్టీస్పెషల్టి హాస్పిటల్ (తెనాలి) సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కంటి దంత వైద్య శిబిరం .శిబిరాన్ని జనరల్ మేనేజర్ బి.వెంకన్న ప్రారంభించి మాట్లాడారు. శివ డెంటల్ కేర్ మల్టీ స్పెషాలిటీ వైద్యులు హరి ప్రియ యార్లగడ్డ మాట్లాడుతూ .దంత సమస్యలు కలిగినట్ల యితే వెంటనే డాక్టర్ను సంప్రదించాలని అన్నారు. కార్యక్రమంలో హెల్ప్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కంచర్ల బుల్లిబాబు, మిల్ పర్సనల్ అధికారి గోపీనాథ్, హాస్పటల్ సిబ్బంది సుభాని భవాని హెల్ప్ ఫౌండేషన్ సభ్యులు శ్రీలత పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కిలారిని కలిసిన వంశీరెడ్డి

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్



ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్యను రాష్ట్ర యూత్ వింగ్ జనరల్ సెక్రెటరీగా నియ మితులైన దండమూడి సర్పంచ్ భవనం వంశీరెడ్డి గురువారం కలిశారు. తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలుపుకున్నారు వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ మళ్లీ గెలిచేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న యువజన కార్యకర్తలు శ్రమించేందుకు కృషి చేస్తానని అన్నారు.



నందులపేటలో గ్యార్మీ నిర్వహణ

ప్రకాశక్తి-తెనాలిరూరల్

కులమతాలకు అతీతంగా గ్యార్మీ పండుగ నిర్వ హించడం ముదావహమని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసరాద్ అన్నారు. స్థానిక నందుల పేటలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గత పదహారేళ్లుగా గ్యార్మి నిర్వహిస్తున్నట్లు కార్యక్రమ నిర్వాహకులు షేక్ నసీమ్ అన్నారు. రెండు వేల మందికి పైగా అన్నదానం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు తౌసి, షేక్ ఇర్ఫాన్, షేక్ తాజ్ భాషా, షేక్ మునీర్, షేక్ బుజ్జులు, సాయి, బప్పు, షేక్ షఫీ, శాఖమూరి చిన్న, అడుసుమిల్లి వెంకటేశ్వరరావు, ఈదర పూర్ణచంద్రరావు, రాష్ట్ర ఇమానే మజిలీస్ కమిటీ అధ్యక్షుడు షేక్ ఫరీద్ పాల్గొన్నారు.

17న గుండె జబ్బుల ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-మంగళగిరి

ఈ నెల 17న మంగళగిరి వీవర్స్ కాలనీ నగరపాలక సంస్థ హైస్కూల్లో పూర్తి స్థాయి గుండె జబ్బుల వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు చిల్లపల్లి నాగతిరుమలరావు తెలిపారు. చిల్లపల్లి అమరయ్య సేవా ట్రస్ట్ సహ కారంతో, విజయవాడ టాప్ స్టార్స్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ వైద్యశిబిరం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించనున్నట్లు చెప్పారు. శిబిరంలో ఎత్తు, బరువు, పల్స్, టెంపరేచర్, బిపి, షుగరు, ఈసీజీ, ఎకో పరీక్షలతోపాటు గుండెకి సంబంధిం చిన అన్ని పరీక్షలు చేసి ఉచితంగా మందులు ఇస్తామని, నగర పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

పోతినేని శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-మంగళగిరి

గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ టిడిపి ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు గురువారం వివిధ ప్రాంతాల్లో జరిగాయి. అనాధాశ్రమం లో షేక్ రియాజ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పోతినేని కార్యాలయంలో ఆయనను కలిసి టిడిపి నాయకులు నందం అబద్దయ్య, పి జానకి దేవి, దామర్ల రాజు, కారంపూడి అంకమ్మరావు, షేక్ సుభాని, గోశాల రాఘవ, కె.వెంకటేశ్వరావులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు.



విద్యార్థులకు మంకీ క్యాప్‌లు పంపిణీ

ప్రజాశక్తి-దుగ్గిరాల

విద్యార్థిని విద్యార్థులు విలువలతో కూడిన గుణాత్మక విద్యను అందిపుచ్చుకొని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకొని దేశాభివృద్ధిలో పాలు పంచుకోవాలని గ్రామానికి చెందిన ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిపోయిన రామస్వామి అన్నారు. మండల కేంద్రం దుగ్గిరాలలోని బాలికల హై స్కూల్ కు చెందిన 300 మంది విద్యార్థులకు, ఇతర ఎలిమెంటరీ పాఠశాలలకు చెందిన 150 మంది విద్యార్థిని విద్యార్థులకు గురువారం ఉలెన్ స్కాపర్స్ (మంకీ క్యాప్స్) పంపిణీ చేశారు.

తుపాను బాధిత రైతులకు పరిహారం ఇవ్వాలి

గుంటూరు, పల్నాడు జిల్లా కలెక్టరేట్‌ల వద్ద ధర్నాలో నాయకుల డిమాండ్


గుంటూరు కలెక్టరేట్ వద్ద ధర్నాలో పాల్గొన్న వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు


మిచౌంగ్ తుపాను, కరువు వల్ల పంటలు దెబ్బతిన్న రైతులకు తక్షణమే నష్టపరిహారం ఇవ్వాలని కోరుతు సిపిఐ ఆధ్వర్యంలో గుంటూరు, పల్నాడు జిల్లాల్లో నిరసన తెలిపారు.

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరులో కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. ధర్నాలో సిపియం, టిడిపి, జనసేన, వివిధ రైతు, ప్రసంఘాల నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు. సిపిఐ జిల్లా, నగర కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్, కె మాల్యాద్రి, సిపిఎం జిల్లా నాయకులు కంచుమాటి అజయ్ కుమార్, టిడిపి గుంటూరు పార్లమెంట్ అధ్యక్షులు తెనాలి శ్రావణ్‌కుమార్, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, వివిధ సంఘాల నాయకులు వి.రాధకృష్ణమూర్తి, పచ్చల శివాజీ, సాంబశివరావు, యార్లగడ్డ వెంటేశ్వరరావు, కాబోతు ఈశ్వరరావు తదితరులు మాట్లాడుతూ రైతుల పరిస్థితి దయనీయంగా ఉందన్నారు. లక్షల ఎకరాల్లో పంట నష్టపోయారన్నారు. వరి, అరటి, మొక్కజొన్న, మిర్చి తదితర చేతికొచ్చిన పంటలు నష్టపోయి రైతులు తీవ్రంగా విలపిస్తున్నారన్నారు. పంటలు పండినా పండకున్నా కౌలు రైతు కౌలు చెల్లించాల్సి ఉందన్నారు. ఇప్పటికే ఐదుగురు రైతులు ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. తుపాను, కరువు నష్టాన్ని జాతీయ విపత్తుగా పరిగణించి, తక్షణ సాయం రూ.1వెయ్యి కోట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అక్రమాలకు తావు లేకుండా నష్టపోయిన పంటలను నమోదు చేయాలన్నారు. ముఖ్యంగా కౌలు రైతులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఆహార పంటలకు ఎకరాకు రూ.40వేలు, వాణిజ్య పంటలకు రూ.75వేలు, ఉద్యాన పంటలకు లక్ష రూపాయాలు ఇవ్వాలని, తడిసిన, మొలకెత్తిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం డిఆర్‌ఒకు వినతిపత్రం అందజేశారు.

ప్రజాశక్తి - నరసరావుపేట

తుపానుతో అతలాకుతలమైన బాధిత రైతాంగానికి వెంటనే నష్టపరిహారం చెల్లించాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం పల్నాడు జిల్లా నరసరావుపేటలో జరిగిన అఖిలపక్షాలు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రైతులకు నష్టపరిహారం చెల్లించాలని జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో మిచౌంగ్ తుపానుకు ముందు కరువు విలయతాండం చేస్తున్నదని, అప్పుడు వామపక్షాలు మిగిలిన అన్ని రాజకీయ పార్టీలు రాష్ట్రంలో 13 జిల్లాల్లో కరువు మండలాలుగా ప్రకటించాలని ఉద్యమిస్తున్న నేపథ్యంలో తుపాను ధాటికి చేతికి అంది వచ్చిన మెట్ట మొట్ట, ఉద్యాన తదితర పంటలను నీట ముంచి పంట పొలాలను విధ్వంసం చేసిందనితెలిపారు. రాష్ట్రంలో 13 జిల్లాలలో మొత్తం పంటలు నష్టపోయి అల్లాడిపోతుంటే స్పందించడం లేదని విమర్శించారు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవడానికి ప్రభుత్వ వ్యవసాయ అధికారులు వెంటనే ఫీల్డ్ లోకి వెళ్లి రైతులకు జరిగిన నష్టపరిహారాన్ని అంచనా వేసి నష్టపరిహారం వెంటనే రైతులకు అందే విధంగా కార్యాచరణ చేపట్టాలని కేంద్ర ప్రభుత్వం కూడా ఈ కరువు తుపానులను జాతీయ విపత్తుగా ప్రకటించి వెంటనే రూ.1000 కోట్లు కేటాయించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలుగుదేశం పార్టీ నరసరావుపేట ఇంచార్జి నాయకులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతాంగం తుఫానుల వల్ల నష్టపోయి అల్లాడుతుంటే తాడేపల్లి ప్యాలెస్‌లో తమాషాలు చూస్తున్నదని ఈ ప్రభుత్వానికి రైతుల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి గాని శ్రద్ధగాని లేదన్నారు. ధర్నా అనంతరం అఖిలపక్ష నేతలు అందరూ ర్యాలీగా జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు వెళ్లి జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్‌కు రైతులకు సంబంధించిన సమస్యలు వెంటనే పరిష్కరించాలని నష్ట పరిహారం చెల్లించాలని వినతిపత్రం ఇచ్చారు. ధర్నాలో సిపిఎం నాయాకులు కామినేని రామారావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు షేక్ హుస్సేన్, కాసా రాంబాబు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము, టిడిపి నాయకులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, జై భీమ్ భారత్ పార్టీ జిల్లా నాయకులు గోదా జాన్ పాల్, ఎంఐఎం జిల్లా నాయకులు షేక్ మస్తాన్ వలి కరిముల్లా, పిడిఎం నాయకులు నల్లపాటి రామారావు, గిరిజన సమాఖ్య రాష్ట్ర నాయకులు వి.కోట నాయక్ తదితరులు పాల్గొన్నారు.


నరసరావుపేట ధర్నాలో మాట్లాడుతున్న ముప్పాళ్ల నాగేశ్వరరావు

నేడు టిడిపిలో చేరనున్న శ్రీదేవి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి




తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి శుక్రవారం టిడిపిలో చేరనున్నారు. గత ఆరు నెలలుగా ఆమె టిడిపిలోని కొనసాగుతున్నా అధికారికంగా తన అనుచరులతో కలిసి చేరనున్నారు. గత మార్చిలో ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా జరిగిన వైసిపి అభ్యర్థులకు వ్యతిరేకంగా ఓటు వేసినందుకు ఆ పార్టీ నుంచి శ్రీదేవిని బహిష్కరించారు. కొంత కాలం జిల్లాకు దూరంగా ఉన్న ఆమె గత ఆగస్టులో నారా లోకేష్ పాదయాత్ర సందర్భంగా టిడిపిలోకి వచ్చారు. అప్పటి నుంచి టిడిపిలో వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్న ఇప్పటి వరకు అధికారికంగా చేరలేదని శుక్రవారం చేరుతున్నట్టు శ్రీదేవి తెలిపారు. గుంటూరు, ఎన్‌టిఆర్ జిల్లాల్లో ఎదో ఒక స్థానం నుంచి ఆమె టిక్కెట్ ఆశిస్తున్నారు.

ఘనంగా ధూళిపాళ్ల నరేంద్ర పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్, పొన్నూరు రూరల్

తెలుగుదేశం సీనియర్ నాయకులు, పొన్నూరు నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే ధూళి పాళ్ల నరేంద్ర జన్మదిన వేడుకలు గురువారం పొన్నూరు మండలం చింతలపూడిలో ఘనంగా నిర్వహిం చారు. గుంటూరు, తాడేపల్లి మండలం గుండి మెడ నుండి తరలి వెళ్లిన టిడిపి, తెలుగు యువత నాయకులు భారీ కేకులతో వేడుకలు నిర్వహించారు. తెలుగు యువత నాయకులు పెద్ది త్రివిక్రమ్ తదితరులు భారీ కేకు కట్ చేసి ధూళిపాళ్లకు శుభాకాంక్షాలు తెలిపారు. టిడిపి తాడేపల్లి మండల మాజీ అధ్యక్షులు కొమ్మారెడ్డి కిరణ్ ఆధ్వర్యంలో గుండిమెడలో వేడుకలు నిర్వహించారు. అనంతరం ఆయన ఆధ్వర్యంలో పలు గ్రామాల నుండి చింతలపూడి వేళ్లి ధూళిపాళ్లను గజమాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి తాడేపల్లి మండల మాజీ అధ్యక్షులు కొమ్మారెడ్డి కిరణ్, నాయకులు పఠాన్ ఖాసిం ఖాన్, కళ్ళం రాజశేఖర్ రెడ్డి, జంగాల సాంబశివరావు, చిగురుపాటి సుబ్బారావు, పాటిబండ్ల వెంకటేశ్వరరావు, నాగిరెడ్డి, కొల్లి సురేష్, నల్లి బోయిన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


ధూళిపాళ్ల నరేంద్రను గజమాలతో సత్కరిస్తున్న టిడిపి నేత కొమ్మారెడ్డి కిరణ్, తదితరులు


కేక్ కట్ చేస్తున్న ధూళిపాళ్లతో పెద్ది త్రివిక్రమ్ తదితరులు

తాడికొండ నియోజకవర్గ సమన్వకర్త

సుచరితకు పలువురు అభినందనలు

ప్రజాశక్తి - తుళ్లూరు :తాడికొండ నియోజక వర్గ వైసిపి సమన్వయ కర్తగా నియమితులైన పత్తిపాడు ఎమ్మెల్యే, మాజీ మంత్రి మేకతోటి సుచరితను తుళ్లూరు,తాడికొండ మండల వైసిపి నేతలు కలిసి అభినందనలు తెలిపారు. తుళ్లూరు, తాడికొండ మండలం వైసిపి అధ్యక్షులు కొప్పుల శేషగిరిరావు, బి వెంకటేశ్వర రెడ్డి గురువారం గుంటూరులో సుచరితను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.


సుచరితకు వైసిపి నాయకుల అభినందన

రీజనింగ్ గణిత పోటీల్లో స్టెమ్ విద్యార్థిని ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

యూనివర్సల్ కాన్సెప్ట్ ఆఫ్ మెంటల్ అర్థమెటిక్ సిస్టం(యుసిఎంఎస్) కెన్ కెన్ జపాన్ వారు గుంటూరులో నిర్వహించిన రాష్ట్ర స్థాయి రీజనింగ్ గణిత పోటీల్లో స్టెమ్ పాఠశాల 5వ తరగతి విద్యార్థిని ప్రణవి ద్వితీయ బహుమతి సాధించినట్లు స్కూల్ కరస్పాండెంట్ ఫాదర్ రెవ.భరత్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 70 స్కూళ్ల నుండి అనేక మంది విద్యార్థులు పాల్గొన్నారని, వారిలో తమ పాఠశాల విద్యార్థిని ప్రతిభ చూపి, ముంబైలో ఈనెల 17న జరిగే నేషనల్ లెవల్ పోటీలకు అర్హత సాధించిందని చెప్పారు. ఈ సందర్భంగా భరత్‌రెడ్డి మాట్లాడుతూ సుడోకు వంటివి సాధన చేస్తూ ఉంటే ఎంతటి క్లిష్ట సమస్య అయినా పరిష్కరించే సామర్థ్యం అలవడుతుందన్నారు. ప్రణవిని భరత్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ జయశీలి, ఉప ప్రధానోపాధ్యాయురాలు రమాదేవి, మోనికా ఉపాధ్యాయులు అభినందించారు.


ప్రణవిని అభినందిస్తున్న భరత్‌రెడ్డి

వివిఐటి బాలోత్సవ్‌లో భాష్యం విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

భాష్యం బ్లూమ్స్ విద్యార్థులు చదువుల్లోనే కాకుండా, ఇతర రంగాల్లోనూ అద్భుతంగా రాణిస్తున్నారని భాష్యం విద్యా సంస్థల ఛైర్మన్ భాష్యం రామకృష్ణ అన్నారు. ఈనెల 11, 12, 13 తేదీల్లో వివిఐటిలో జరిగిన బాలోత్సవంలో భాష్యం బ్లూమ్స్ విద్యార్థులు పాల్గొని విశేష ప్రతిభ చూపి, వివిధ పోటీల్లో బహుమతులు అందుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ చదువుతోపాటు, తమ అభిరుచికి తగినట్లుగా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. బాలోత్సవ్‌లో వాద్య సంగీతం పోటీల్లో హర్సిత్ కళ్యాణ్ ప్రథమ బహుమతి, వక్తృత్వ పోటీల్లో శాశ్వత్ ద్వితీయ బహుమతి, యోగానంద శాస్త్రి ప్రోత్సాహక బహుమతిని కైవసం చేసుకున్నట్లు తెలిపారు. భవిష్యత్‌లో వారు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.


బహుమతి అందుకుంటున్న భాష్యం విద్యార్థి


విద్యార్థులను అభినందిస్తున్న డాక్టర్ కృష్ణప్రసాద్, తదితరులు

థైక్వాండోలో కెఎల్‌పి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-గుంటూరు

విజ్ఞాన్ హైస్కూల్లో నిర్వహించిన ఇంటర్ స్కూల్ థైక్వాండో చాంపియన్‌షిప్ పోటీల్లో స్థానిక జెకెసి కాలేజి రోడ్డులోని డాక్టర్ కెఎల్‌పి విద్యార్థులు అండర్- 8, అండర్-11, అండర్-17 బాల బాలికల విభాగంలో జయకేతనం ఎగురవేశారని పాఠశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ తెలిపారు. కెఎల్‌పి నుండి 23 మంది విద్యార్థులు పాల్గొంటే అందరూ పతకాలు సాధించారని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ వై.రధినిచౌదరి, విజేతలకు పతకాలు, ప్రశంసాపత్రాలు అందచేశారు. ఈ సందర్భంగా కృష్ణప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీసి, వారి ఉన్నతికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. శిక్షకులు వెంకటసాయి, కాశీనాథ్‌రెడ్డిలను ఈ సందర్భంగా అభినందించారు.

నాడు-నేడు పనులను పరిశీలించిన కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

జిఎంసి పరిధిలోని పలు మున్సిపల్ పాఠశాలల్లో జరుగుతున్న నాడు-నేడు పనులను గురువారం జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి గుంటూరు నగరంలో నాడు నేడు పనులు జరిగిన మున్సిపల్ ఉన్నత పాఠశాలలను పరిశీలించారు. ఏటీ అగ్రహారంలోని ఎస్‌కెబీఎం మున్సిపల్ ఉన్నత పాఠశాల, స్థంబాలగరువులోని చేబ్రోలు మహాలక్ష్మీ, పుల్లయ్య మున్సిపల్ ఉన్నత పాఠశాల, కేవీపీ కాలనీలోని కె.ఎస్.ఆర్.జె మున్సిపల్ పాఠశాల, వేణుగోపాల్ నగర్‌లోని మన్సిపల్ ఉన్నత పాఠశాలలో నాడు నేడు ద్వారా జరిగిన పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ శైలజ, పశ్చిమ మండల తహశీల్దారు సాంబశివరావు, ప్రధానోపాధ్యాయులు, సమగ్ర శిక్ష అధికారులు పాల్గొన్నారు.


పాఠశాలలను సందర్శించిన కలెక్టర్, ఇతర అధికారులు